# పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము

నాల్గవ పాఠము

విశ్వాసిలో

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం ..... 1
మారుమనస్సు ..... 2
**పునరుజ్జీవనము ..... 3**
**ఒప్పింపజేయుట ..... 7**
పాపము యొక్క భారము ..... 9
పాపము యొక్క అసహ్యత ..... 10
పాపము యొక్క ఆయాసకరము ..... 12
పాపము కలిగించు నిరాశ ..... 13
**నీతిమంతులుగా తీర్చుట ..... 14**
**పరిశుద్ధపరచుట ..... 17**
క్రైస్తవ జీవనము ..... 19
**నిలిచియుండుట ..... 20**
**పరిశుద్ధపరచుట ..... 24**
**విజ్ఞాపనము ..... 28**
**భద్రపరచుట ..... 30**
ముగింపు ..... 34



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము

నాల్గవ పాఠము

విశ్వాసిలో

## ఉపోద్ఘాతం

ప్రాచీన ఇశ్రాయేలు రాజ్య కాలములో రాజైన దావీదు దేవుని దేవాలయమును కట్టుట కొరకు ప్రణాళికలను సిద్ధపరిచాడు. దేవాలయమును కట్టుటకు మరియు అలంకరించుటకు అతడు వస్తువులను, ముఖ్యముగా ప్రశస్తమైన లోహములను మరియు వజ్రములను, కూడా సేకరించాడు. అయితే దేవాలయము యొక్క నిర్మాణపు పనిని దావీదు కుమారుడైన సొలొమోను చేపట్టాడు. ఒకసారి సొలొమోను దేవాలయ నిర్మాణమును పూర్తి చేసిన తరువాత, యెహోవా మహిమ ఆ స్థానమును నింపినది, మరియు శాశ్వతముండునట్లు దేవుడు తన నామమును దాని మీద ఉంచాడు.

ఒక విశ్వాసి జీవితములో దేవుని కార్యము కొంత వరకు దీనిని పోలియున్నది. తండ్రియైన దేవుడు మన రక్షణ ప్రణాళికను సిద్ధపరిచాడు. మనలను రక్షించుటకు అవసరమైన పనిని ఆయన కుమారుడును ప్రభువుయైన యేసు పూర్తి చేశాడు. మరియు పరిశుద్ధాత్మ మనలను నింపి, మనలో నివసించుచు, మన జీవితములలో నిత్యము వరకు దేవుని ప్రణాళికలు మరియు క్రీస్తు కార్యము వ్యక్తపరచబడునట్లు చూచుకుంటాడు. వాస్తవానికి, పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో, మనలో పరిశుద్ధాత్మ నివసించుచున్నాడు కాబట్టే విశ్వాసులను దేవాలయముతో పోల్చాడు.

*పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము* అను మన పాఠ్యక్రమములో ఇది నాల్గవ పాఠము. మరియు ఈ పాఠమునకు “విశ్వాసిలో” అను శీర్షికనిచ్చాము, ఎందుకంటే దీనిలో వ్యక్తిగత విశ్వాసులకు పరిశుద్ధాత్మ రక్షణను అనువర్తించు కార్యమును మనము చూడబోవుచున్నాము.

రక్షణ సంపూర్ణముగా త్రిత్వము యొక్క కార్యము అయ్యున్నది. సామాన్య పదములలో, తండ్రి మన రక్షణ కొరకు ప్రణాళికను సిద్ధపరచాడు. మన పక్షమున క్రీస్తు బలిని అర్పించి ఆయన ఉగ్రతను శాంతింపజేయవలసిన న్యాయాధిపతి ఆయన. మరియు కృప మూలముగా, విశ్వాసము ద్వారా క్రీస్తునందు ఆయన మనకు రక్షణను అనుగ్రహిస్తాడు. కుమారుడు యేసు రూపములో నరావతారిగా వచ్చాడు. ఆయన తన పరిపూర్ణమైన జీవితము, ప్రాయశ్చిత్త మరణము, విజయవంతమైన పునరుత్థానము మరియు ఆరోహణము ద్వారా మన రక్షణను నెరవేర్చాడు. అయితే ప్రధానముగా పరిశుద్ధాత్మ రక్షణలోని పలు విషయములను విశ్వాసుల జీవితములకు అనువర్తిస్తాడు.

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో, విశ్వాసులకు రక్షణను ఆపాదించు పరిశుద్ధాత్మ కార్యమును రక్షణశాస్త్రము, లేక రక్షణ సిద్ధాంతములోని భాగముగా పరిగణిస్తారు. రక్షణశాస్త్రమును సాధారణంగా వాటి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యొక్క ల్యాటిన్ బిరుదుల ద్వారా సుపరిచితమైన రెండు ప్రధానమైన భాగములుగా పరిగణిస్తారు. ఒక వైపున *హిస్టోరియ సలుటిస్,* లేక “రక్షణ చరిత్ర,” ఆయన ప్రజల కొరకు రక్షణను సాధించుటకు దేవుడు చేసిన రక్షణ సన్నివేశములు మరియు కార్యములు అయ్యున్నది. మునుపటి పాఠములలో మనము చూసినట్లు, పరిశుద్ధాత్మ ఆయన యొక్క దైవకృత కార్యముల ద్వారా *హిస్టోరియ సలుటిస్* లో ప్రాముఖ్యమైన భూమికను పోషించాడు. మరొక వైపున, *ఆర్డో సలుటిస్,* అనగా “రక్షణ క్రమము,” పరిశుద్ధాత్మ వ్యక్తిగత విశ్వాసులకు రక్షణలోని పలు కోణములను అనువర్తించు తార్కిక మరియు కాలానుసార క్రమమైయున్నది. ఈ పాఠం పరిశుద్ధాత్మ విశ్వాసులకు రక్షణను అనువర్తించుట మీద దృష్టి పెడుతుంది కాబట్టి, మనము *ఆర్డో సలుటిస్* లోని విషయములను ప్రధానముగా చర్చిద్దాము.

విశ్వాసిలో పరిశుద్ధాత్మ కార్యమును మనము రెండు ప్రధానమైన శీర్షికల క్రింద చూద్దాము. మొదటిగా, మనము మొదటిగా రక్షణ పొందినప్పుడు, మారుమనస్సు సమయములో ఆయన ఆదియందు రక్షణను అనువర్తించిన విధానమును మనము విశదీకరిద్దాము. మరియు రెండవదిగా, మన క్రైస్తవ జీవితములో ఆయన కొనసాగు రక్షణ అనువర్తనమును మనము వివరించుదాము. మారుమనస్సులో ఆత్మ యొక్క కార్యమును ముందుగా చూద్దాము.

## మారుమనస్సు

“మారుమనస్సు” అను మాటకు అర్థము ఒక విషయములో నుండి మరొక విషయములోనికి మారుట అయ్యున్నది. కొన్ని క్రైస్తవ పరంపరలలో, మారుమనస్సు ఒక వ్యక్తి రక్షింపబడు విశ్వాసములోనికి వచ్చునప్పుడు జరుపుకొను ఒక మంచి వేడుక అయ్యున్నది. అయితే ఈ పాఠములో, ఈ పదమును ఒక వ్యక్తి రక్షణను ఏ విధముగా అనుభవించినను రక్షణ యొక్క ఆరంభ స్థాయిలను సూచించుటకు మరింత సామాన్యమైన రీతిలో ఉపయోగిద్దాము.

> ప్రతి మారుమనస్సు కథ కొంత భిన్నమైనదిగా ఉంటుంది, కాబట్టి ప్రతి ఒక్కరిని ఒకే కోవలో ఉంచి, ఇది ఉత్తమమైన మార్గము అని మనము చెప్పము. అయితే ఏమి జరిగినను, అది మనలను ఆకర్షించి, ఈడ్చుకొని వచ్చి, మన పాపములను ఒప్పింపజేసి, మన రక్షణ అవసరతను చూచునట్లు చేసి, మనకు రక్షింపబడుటకు అవసరమైయున్న వాస్తవిక విశ్వాసమును — అనగా యేసును నమ్ముటను — కలిగించు పరిశుద్ధాత్మ కార్యమైయున్నది.

— రెవ. మైక్ ఒస్బోర్న్

మారుమనస్సు సమయమందు పరిశుద్ధాత్మ కార్యములోని నాలుగు కోణములను మనము పరిగణిద్దాము. మొదటిగా, మన ఆత్మలలో ఆయన చేయు పునరుజ్జీవన కార్యమును చూద్దాము. రెండవదిగా, ఆయన చేయు మన పాపములను ఒప్పింపజేయు కార్యము మీద దృష్టి పెడదాము. మూడవదిగా, క్షమాపణ మరియు నీతిని కలిగించు ఆత్మ యొక్క నీతిమంతులుగా తీర్చు కార్యమును గూర్చి మాట్లాడదాము. మరియు నాల్గవదిగా, మన జీవితములలో పరిశుద్ధపరచు శక్తి యొక్క ఆరంభ అంశములను ప్రస్తావిద్దాము. పరిశుద్ధాత్మ యొక్క పునరుజ్జీవన కార్యముతో ఆరంభిద్దాము.

## పునరుజ్జీవనము

"పునరుజ్జీవనము" అను పదమునకు "పునర్సృష్టి" లేక "పునర్జన్మ" అని అర్థము. అధికారిక వేదాంతశాస్త్రములో, ఇది "ఒక మనుష్యుడు ఆత్మీయ మరణములో నుండి ఆత్మీయ జీవములోనికి దాటిపోవు సన్నివేశము అయ్యున్నది." ప్రజలందరు ఆత్మీయ మరణ స్థితిలో లోకములోనికి ప్రవేశిస్తారు. మరియు పరిశుద్ధాత్మ మనలను పునరుజ్జీవపరిస్తే తప్ప మనము ఆత్మీయ మరణములో మిగిలిపోతాము. మనము మన ఆత్మీయ మరణమును మొదటి మానవుడైన ఆదాము నుండి స్వాస్థ్యముగా పొందుకుంటాము. ఏదెను తోటలో అతడు పాపము చేసినప్పుడు, దేవుడు మానవాళి అంతటిని భౌతిక మరియు ఆత్మీయ మరణము కలుగునట్లు శపించాడు. ఆ సమయమందు ఆదాము హవ్వలు ఆత్మీయముగా భ్రష్టులైపోయారు. మరియు ఈ ఆత్మీయ భ్రష్టత్వము ఆత్మీయ మరణమునకు మూలమైయున్నది. రోమా. 7:14-25లో, పౌలు దీనిని మన "పాపపు స్వభావము" అని సంబోధిస్తున్నాడు. పాపము మన శరీరములలో నివసిస్తుంది అని మరియు మన మనస్సులను స్వాధీనములో ఉంచుకుంటుంది అని అతడు వర్ణించుచున్నాడు.

ఇంకా ఘోరముగా, ఆత్మీయ మరణము స్వభావికముగా గర్భము దాల్చబడిన ఆదాము హవ్వల వారసులందరి మీద ప్రభావము చూపుతుంది. రోమా. 5:12-19లో పౌలు సూచించినట్లు, ఆదాము దేవుని ఎదుట మన ప్రతినిధి అయ్యున్నాడు. కాబట్టి, మనమంతా అతని దోషములోను, దాని వలన కలిగిన భౌతిక మరియు ఆత్మీయ మరణము అను పరిణామములలోను పాలుపంచుకొనుచున్నాము. ప్రతి మానవుడు ఈ లోకములోనికి ఆత్మీయముగా మరణించిన స్థితిలో ప్రవేశిస్తాడు అని యోహాను 3:5-7, రోమా. 8:10 మరియు కొలస్సీ. 2:13 వంటి వాక్యభాగములు నిర్ధారిస్తున్నాయి. హెబ్రీ. 4:15, మరియు 7:26లో మనము చదువునట్లు కేవలం యేసు మాత్రమే ఈ శాపమును తప్పించుకున్నాడు.

ఇప్పుడు, మనము ఆత్మీయముగా చచ్చినవారమైయున్నప్పుడు కూడా, మన ప్రాణములు మన శరీరములను సజీవముగా ఉంచుతాయి. మరియు మనము ఆలోచించుట, అనుభవించుట, కలలు కనుట,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నిర్ణయములు తీసుకొనుట మరియు లోకములో పాలుపంచుకొనుట కొనసాగుతుంది. అయితే మన ఆత్మీయ భ్రష్టత్వము మరియు మరణము కారణంగా మానవులు నైతికముగా దేవుని సంతోషపరచుటకు అసమర్థులైయున్నారు. దేవుని సంతోషపరచుటకు లేక ఆయన ఆశీర్వాదములకు యోగ్యులగుటకు మనకు సామర్థ్యము లేదు. మనము ఆయనను ప్రేమించము. మనము ఆయనను విశ్వసించము. మనము చేయు ప్రతిది మన పాపపు హృదయములు మరియు ఆలోచనలలో నుండి ప్రవహిస్తుంది. మనము న్యాయముగానే ఆయన ఉగ్రతకు అర్హులము, మరియు రక్షణ యొక్క అవసరతను కలిగియున్నాము.

1619లో సిద్ధపరచబడిన కేనన్స్ ఆఫ్ డార్ట్ సిద్ధాంతములోని మూడవ మరియు నాల్గవ ముఖ్య బిందువులు ఆత్మీయ మరణము అను సమస్యను ఈ విధంగా క్రోడీకరిస్తాయి:

> ప్రజలందరు పాపములో గర్భము దాల్చబడి, ఉగ్రతలో పుట్టినవారిగాను, ఏ విధమైన రక్షణకు అయోగ్యులుగాను, చెడును హత్తుకొనువారిగాను, తమ పాపములలో మరణించినవారిగాను, పాపమునకు బానిసలుగాను ఉన్నారు; పునరుజ్జీవపరచు పరిశుద్ధాత్మ యొక్క కృపలేకుండా, వారు దేవుని యొద్దకు తిరిగి వచ్చుటకు, తమ నాశన స్వభావమును సరిచేసుకొనుటకు, లేక అట్టి ఉజ్జీవమునకు అప్పగించుకొనుటకు ఇష్టపడరు మరియు అసమర్థులైయున్నారు.

పౌలు ఈ విషయాన్ని రోమా 8:6-8లో ఈ క్రింది విధంగా చెబుతున్నాడు:

> శరీరానుసారమైన మనస్సు మరణము ... ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది; అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు, ఏమాత్రమును లోబడనేరదు. కాగా శరీరస్వభావము గలవారు దేవుని సంతోషపరచ నేరరు (రోమా. 8:6-8).

మానవాళి కొరకు ఇది ఒక ఘోరమైన పరిస్థితి అయ్యున్నది. అయితే ఇందుమూలముగానే పునరుజ్జీవనము ఎంతో ప్రాముఖ్యమైనదిగా ఉన్నది.

> పునరుజ్జీవనము ఒక వేదాంతశాస్త్ర పదమైయున్నది — ఇక్కడ నేను వెయిన్ గ్రుడం యొక్క మాటలను ఉపయోగించగోరుచున్నాను — మరియు ఇది “మనలో క్రొత్త ఆత్మీయ జీవితమును ధారపోయుటకు దేవుడు చేయు ఒక రహస్య కార్యమును” సూచిస్తుంది. కాబట్టి, పునరుజ్జీవనము దేవుని ఆత్మ యొక్క అసాధారణమైన కార్యమైయున్నది. ఇది హృదయమును దేవుని పోలికలోనికి నూతనపరచు మరియు మార్చు కార్యమైయున్నది. ఇది ఒక పాపి యొక్క జీవితములో మార్పు

> అయ్యున్నది. పునరుజ్జీవనముపొందిన వ్యక్తి యొక్క ఆత్మీయ మరణము ఆత్మీయ జీవములోనికి నడిపించబడుతుంది. పునరుజ్జీవనము ఒక నిజమైన విశ్వాసి యొక్క విశేషమైన గురుతు అయ్యున్నది. పునరుజ్జీవనము ప్రజల హృదయములను మార్చు దేవుని కార్యమైయున్నది. "రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను" అను మాటలను ఉపయోగించి ప్రవక్తయైన యెహెజ్కేలు దీనిని వర్ణిస్తాడు.
>
> — రెవ. కేనన్ అల్ఫ్రెడ్ సెబహెనె, Ph.D.

పునరుజ్జీవనములో, మన ప్రాణములు ఆత్మీయ మరణములో నుండి ఆత్మీయ జీవములోనికి దాటిపోతాయి. యోహాను 5:24, ఎఫెసీ. 2:4, 5 మరియు కొలస్సీ. 2:13 వంటి చోట్ల మరణము నుండి జీవములోనికి దాటిపోవుటను మనము చూస్తాము. అయితే ఇతర చోట్ల, లేఖనము ఈ ప్రక్రియను పునర్జన్మ దృష్ట్యా వర్ణిస్తుంది. యోహాను 3:3-6లో యేసు సెలవిచ్చినట్లు:

> ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలే[డు]...ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలే[డు]. శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది (యోహాను 3:3-6).

"క్రొత్తగా జన్మించుట" అను మాటలో ఉపయోగించబడిన "క్రొత్త" అను పదము అనోతెన్ అను హెబ్రీ సర్వనామమును అనువదిస్తుంది, మరియు దీనిని "పైనుండి" అని అనువదించవచ్చు. మరియు ఈ సందర్భములో రెండు అర్థములు సత్యములు అయ్యున్నవి. మనము పైనుండి, అనగా పరిశుద్ధాత్మ నుండి రెండవ జన్మను — అనగా మన ఆత్మ ద్వారా జన్మించుటను — పొందుకుంటాము. అవును, మన శరీరములను ఉజ్జీవపరచు ఆత్మలు నరులందరిలో ఉన్నాయి. అయితే కేవలం విశ్వాసులకు మాత్రమే ఆత్మీయ *జీవితము* ఉంది, ఎందుకంటే విశ్వాసులు మాత్రమే పరిశుద్ధాత్మ ద్వారా పునరుజ్జీవనము పొందారు. తీతు. 3:5లో పౌలు చెప్పిన మాటలను వినండి:

> పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను [దేవుడు] మనలను రక్షించెను (తీతు 3:5).

కొన్ని అనువాదములలో, ఇక్కడ “పునర్జన్మ” అని అనువదించబడిన *పలిగ్గెనేసియ* అను గ్రీకు పదము యొక్క అర్థము “పునరుజ్జీవనమైయున్నది” మరియు ఇది పరిపూర్ణమైన మాన్యతగల అనువాదమైయున్నది.

పరిశుద్ధాత్మ మనలను పునరుజ్జీవపరచినప్పుడు, ఆయన మన ఆత్మలకు జీవమునిచ్చి మనలను దేవుని వైపుకు తిప్పుతాడు. రోమా. 6:4-14లో పౌలు బోధించినట్లు, మన పునరుజ్జీవనము పాపముల నిమిత్తము మన మరణము కూడా అయ్యున్నది, మరియు పాపము యొక్క ఏలుబడి నుండి మనము పొందిన స్వాతంత్ర్యము కూడా అయ్యున్నది.

మనము రక్షింపబడు విశ్వాసమును కనుపరచిన తరువాత మాత్రమే పరిశుద్ధాత్మ మనలను పునరుజ్జీవపరుస్తాడు అని కొన్ని ఇవాంజెలికల్ సిద్ధాంతములు నమ్ముతాయి. పునరుజ్జీవనము పొందని వ్యక్తి రక్షింపబడు విశ్వాసమును వ్యక్తపరచలేడు కాబట్టి, పునరుజ్జీవనము ముందు జరగాలి అని ఇంకొందరు వాదిస్తారు. అయితే పునరుజ్జీవనము స్వాభావిక లోకము యొక్క సాధారణ కార్యకలాపాలను తల్లక్రిందులు చేయు కృపగల, ఆశ్చర్యకరమైన కార్యము అని మనమంతా సమ్మతించాలి. పరిశుద్ధాత్మ మనలను పునరుజ్జీవ పరచినప్పుడు, మన ఆత్మలకు జీవమునిచ్చుట ద్వారా ఆయన మృతులను లేపుతాడు. మరియు మానవులుగా మన స్వభావమును ఆయన మార్చి, మన నైతిక సామర్థ్యమును పునరుద్ధరించి, దేవుని సంతోషపరచాలని కోరు నూతన హృదయములను అనుగ్రహిస్తాడు.

> క్రొత్తగా జన్మించిన హృదయము ఆత్మ జీవితమును పొందుకొని, దానిలో జీవిస్తూ, ఆయన మన యెడల కృపను చూపియున్నాడు అని చూచునట్లు నూతమైన విధానములో దేవుని కనుపరుస్తుంది. మరియు గొప్ప అవసరతలో, అనగా కనికరము మరియు కృప కొరకు మనము కలిగియున్న అవసరతలో తండ్రి వలె ఆయన మన యొద్దకు వస్తాడు. కాబట్టి, ఆయన మన యొద్దకు ఈ విధంగా వస్తాడు మరియు అది మనకు మేలు చేస్తుంది; మనము ఆయనను ప్రేమిస్తాము. మరియు మనము ఆయననే లోతుగా సేవించగోరతాము, మరియు అది నిశ్చయముగా మన క్రొత్త గుర్తింపు అవుతుంది. మరియు అది క్రొత్త ప్రేమ ద్వారా లేక మనము సేవించు ఒక క్రొత్త యజమాని ద్వారా నిర్వచించబడుతుంది అని నేననుకుంటాను.
>
> — డా. మార్క్ సౌసి

పరిశుద్ధాత్మ మన ఆత్మలను పునరుజ్జీవపరచుట దృష్ట్యా మారుమనస్సును చూశాము కాబట్టి, ఆయన చేయు మన పాపములను ఒప్పించు కార్యమును గూర్చి ఇప్పుడు మాట్లాడదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఒప్పింపజేయుట

వేదాంతశాస్త్రములో, “ఒప్పింపజేయుట” అను పదము “మన పాపము యొక్క దోషమును మరియు తప్పిదమును గూర్చిన అవగాహనను” కలిగిస్తుంది. యోహాను 16:8-11లో యేసు ఆత్మ యొక్క ఒప్పించు కార్యమును గూర్చి స్పష్టముగా బోధించాడు, అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> ఆయన వచ్చి, పాపమునుగూర్చియు నీతిని గూర్చియు తీర్పునుగూర్చియు లోకమును ఒప్పుకొనజేయును. లోకులు నాయందు విశ్వాసముంచలేదు గనుక పాపమునుగూర్చియు, నేను తండ్రి యొద్దకు వెళ్లుటవలన మీరిక నన్ను చూడరు గనుక నీతిని గూర్చియు, ఈ లోకాధికారి తీర్పు పొంది యున్నాడు గనుక తీర్పునుగూర్చియు ఒప్పుకొనజేయును (యోహాను 16:8-11).

రక్షణ కొరకు ప్రభువైన యేసు క్రీస్తు యొద్దకు మనలను ఆకర్షించుట కొరకు పరిశుద్ధాత్మ మన పాపములను ఒప్పింపజేస్తాడు. మన పాపమును గూర్చి మనకు అవగాహన కలిగిస్తూ పరిశుద్ధాత్మ ఆరంభిస్తాడు, తద్వారా మనము మన దోషమును గుర్తించగలుగుతాము. మనము దేవుని ఉగ్రతకు అర్హులము అని సమ్మతించునట్లు ఆయన మనలను నడిపిస్తాడు. మనము చేసిన తప్పిదమును బట్టి పశ్చాత్తాపమును లేక విరిగినతనమును ఆయన మనలో కలిగిస్తాడు. మరియు యేసునందు క్షమాపణ మరియు రక్షణను పొందుకొను నిరీక్షణతో మన పాపమును ఒప్పుకొని పశ్చాత్తాపపడునట్లు ఆయన మనలను నడిపిస్తాడు.

పరిశుద్ధాత్మ అవిశ్వాసులను విశ్వాసములోనికి పిలచిన తరువాత ఒప్పింపజేయుట ఆయన చేయు మొదటి కార్యములలో ఒకటైయున్నది. ఇప్పుడు, రక్షణను పొందుకొనుటకు విఫలమగు విధానములలో కూడా ఆత్మ అనేకమందిని పిలచి ఒప్పింపజేస్తాడు. ప్రజలు పశ్చాత్తాపము మరియు విశ్వాసము కొరకు పిలువబడి, తమ పాపములను నిజాయితీగా గుర్తించిన తరువాత కూడా, క్రీస్తు వైపుకు తిరుగు విషయములో విఫలము కాగలరు. ఉదాహరణకు, యెషయా 59:12లో, పాపులైన దేవుని నిబంధన జనులను ప్రవక్త ఈ విధంగా వర్ణించాడు:

> మా తిరుగుబాటుక్రియలు మాకు కనబడుచున్నవి. మా దోషములు మాకు తెలిసేయున్నవి (యెషయా 59:12).

ప్రజలు తమ పాపములను కనుగొని, గుర్తించినప్పుడు మాత్రమే ఒప్పించబడినారు. అయితే 20వ వచనములో, యెహోవా ఇలా ప్రకటించాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> సీయోనునొద్దకును యాకోబులో తిరుగుబాటు చేయుటమాని మళ్లుకొనిన వారియొద్దకును విమోచకుడు వచ్చును (యెషయా 59:20).

ప్రజలు విశ్వాసములోనికి పిలువబడి ఒప్పింపబడినట్లు భావిస్తే చాలదు. విమోచించబడుటకు, వారు పశ్చాత్తాపపడాలి.

అయితే ఆత్మ యొక్క ఒప్పించు కార్యము మారుమనస్సులో భాగమైయున్నది అని మనము చెప్పినప్పుడు, మనము ఆత్మ పిలుపు "ప్రభావము" చూపినవారిని గూర్చి — అనగా ఆయన కృపగల ప్రభావము నిజమైన పశ్చాత్తాపమును మరియు రక్షణను కలిగించువారిని గూర్చి — ఆలోచన చేయుచున్నాము. ఇది మనలను సువార్త వినుటకు సిద్ధపరచుట మాత్రమేగాక, మనకు రక్షణను అనువర్తించు విశేషమైన కార్యము అయ్యున్నది.

ఇట్టి ఒప్పింపుకు మంచి ఉదాహరణను మనము అపొస్తలుల కార్యములు 2లోని పేతురు యొక్క ప్రసంగములో చూస్తాము. క్రీస్తు పరలోకమునకు ఆరోహణమైన తరువాత మొదటి పెంతెకొస్తు దినమున, యెరూషలేములో సమకూడిన పెద్ద యూదుల సమూహమునకు పేతురు సువార్త ప్రకటించాడు. మరియు పరిశుద్ధాత్మ రక్షించుటకుగాను అనేకమంది పాపములను ఒప్పింపజేశాడు, ఫలితంగా వేలమంది విశ్వసించారు. అపొ. 2:37-41లో లూకా వ్రాసిన కథనమును వినండి:

> వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని –సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు–మీరు మారుమనస్సు పొంది ... బాప్తిస్మము పొందుడి; ... ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి–మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణపొందుడని వారిని హెచ్చరించెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి (అపొ. 2:37-41).

హృదయములో నొచ్చుకొని అను మాట మనము "ఒప్పించుట" అను పిలచుదానిని వర్ణిస్తుంది, ఫలితంగా ఆ దినమందు మూడు వేలమంది రక్షింపబడ్డారు.

పశ్చాత్తాపము లేక మారుమనస్సుపొంది బాప్తిస్మముపొందుడి అని పేతురు వారికి పిలుపునిచ్చినప్పుడు, మనము రక్షింపబడు ఒప్పింపు అని పిలచుదానిని అతడు నిర్ధారించాడు. పేతురు మాటలను విన్న కొంతమంది సాధారణ భావనలో ఒప్పింపబడియుండవచ్చుగాని, ఆత్మ యొక్క రక్షించు కార్యమునకు అనుమతి ఇచ్చియుండకపోవచ్చు, కాబట్టి వారు పశ్చాత్తాపపడి రక్షింపబడుటకు నిరాకరించారు. అయితే పిలుపు ప్రభావము చూపిన వారు *రక్షింపబడు* ఒప్పింపును అనుభవించారు. వారు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తమ పాపములను గుర్తించి ఒప్పుకున్నారు, వాటిని గూర్చి నిజాయితీగా పశ్చాత్తాపపడ్డారు, మరియు మారుమనస్సుపొంది బాప్తిస్మము పొందారు.

అన్యుడైన కొర్నేలీ మరియు అతని కుటుంబము యొక్క మారుమనస్సుకు సంఘము స్పందించిన విధానములో ఒప్పింపజేయుట మరియు మారుమనస్సు ఆత్మ కార్యములైయున్నవి అని మనము చూడవచ్చు. కొర్నేలీ మారుమనస్సుపొందుటకు ముందు, సంఘములో పూర్తిగా యూదులు మాత్రమే ఉండేవారు. కాబట్టి, అపొ. 10:44, 45లో, కొర్నేలీ మరియు అతని కుటుంబము మీద పరిశుద్ధాత్మ కుమ్మరింపబడినప్పుడు యూదా విశ్వాసులు ఆశ్చర్యపోయారు. అయితే, కొర్నేలీ మరియు అతని కుటుంబమును గూర్చిన వార్తను వారు విినినప్పుడు, అన్యజనుల యొక్క రక్షణను బట్టి వారు దేవుని స్తుతించారు. అపొ. 11:18లో సంఘము చెప్పిన మాటలను వినండి:

> అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసియున్నా[డు] (అపొ. 11:18).

ఈ మాటలను కొంత మొగ్గుచూపుతూ ఉల్లేఖించుట ద్వారా, సంఘము సరిగానే ఆలోచించినది అని లూకా గుర్తించాడు — ఒప్పుకోలు మరియు పశ్చాత్తాపము పరిశుద్ధాత్మ వరములలో భాగమైయున్నవి.

రక్షించు ఒప్పుకోలును అనేక విధాలుగా వర్ణించవచ్చు. అయితే మన ఉద్దేశ్యముల కొరకు, నాలుగు సాధారణ విషయములను మనము పరిగణిద్దాము. మొదటిగా, పరిశుద్ధాత్మ యొక్క ఒప్పింపజేయు కార్యము మన పాపము యొక్క భారమును గూర్చి మనకు అవగాహన కలిగిస్తుంది.

## పాపము యొక్క భారము

పతనమైన మానవులు — మరియు విమోచించబడిన మానవులు కూడా — అప్పుడప్పుడు మాత్రమే పాపము చేయరు. వారు ఎల్లప్పుడూ పాపము చేస్తుంటారు. మనము పాపపు తలంపులను కలిగియుంటాము; పాపపు మాటలను పలుకుతాము; పాపపు క్రియలను చేస్తుంటాము. ప్రసంగి 7:20లో మనము ఇలా చదువుతాము:

> పాపము చేయక మేలుచేయుచుండు నీతిమంతుడు భూమిమీద ఒకడైనను లేడు (ప్రసంగి 7:20).

మరియు 1 యోహాను 1:8లో అపొస్తలుడైన యోహాను సెలవిచ్చినట్లు:

> మనము పాపములేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్య ముండదు (1 యోహాను 1:8).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆది. 8:21, రోమా. 3:23, యాకోబు 3:2, మరియు అనేక ఇతర చోట్ల మనము ఇలాంటి ఆలోచనలనే చూస్తాము.

హీనముగా, మనము పాపము చేయుట మాత్రమే కాదు. మనము చాలా పాపము చేస్తాము. కీర్తనలు 40:12లో, తన పాపములు తన తలవెంట్రుకలను మించినవైయున్నవి అని దావీదు వ్రాయుచున్నాడు. మరియు ఆతడు దేవునికి ఇష్టుడైన మనుష్యుడు! కాబట్టి, అవిశ్వాసుల పాపములు మరి అధికముగా ఉన్నాయి. దీని వలన, పరిశుద్ధాత్మ యొక్క ఒప్పించు రక్షించు కార్యములోని ఒక భాగము మన పాపమును గూర్చిన అవగాహన కలిగించుట అయ్యున్నది. మనము ఎంత ఘోరముగా మరియు ఎంత తరచుగా పాపము చేస్తామో ఆయన మనకు చూపుతాడు.

> ఆరంభములోనే, అనగా ఆది. 6:5లోనే మన హృదయము యొక్క — మరియు "హృదయము" ఒక వ్యక్తిత్వము యొక్క మూలము అయ్యున్నది — తలంపులలోని ఊహ అంతయు "ఎల్లప్పుడు కేవలం చెడ్డది" అని తెలియజేయబడుట ఆసక్తిని కలిగిస్తుంది. అనగా, వాస్తవానికి, మానవులమైన మనము సాధించాలి, జయము పొందాలి, వస్తువులను సంపాదించాలి అను స్వార్థపు వాంఛను ఎల్లప్పుడు కలిగియుంటారు, మరియు ఇది మనము చేయు విషయములన్నిటిని వర్ణిస్తుంది. మానవులు స్వాభావికముగా మంచివారు అని మీరు తలంచినట్లయితే, మీరు మానవ ప్రవర్తనను అర్థము చేసుకోలేరు. వాస్తవానికి, మానవ జాతి యొక్క చరిత్రను మీరు పరిశీలన చేసినట్లయితే, లేదు, మనము స్వాభావికముగా మంచివారము కాదు అని మీరు చెప్పవలెను; మనము స్వాభావికముగా దుష్టత్వముతో కూడిన స్వార్థపరులమైయున్నాము.
>
> — డా. జాన్ ఒస్వల్ట్

ఆత్మ యొక్క రక్షించు ఒప్పింపులోని రెండవ సాధారణ విషయము మనలను పాపము యొక్క అసహ్యతను గుర్తించునట్లు చేయుట అయ్యున్నది.

## పాపము యొక్క అసహ్యత

పరిశుద్ధాత్మ మన పాపములను ఒప్పింపజేసినప్పుడు, మన పాపము ఒక విధమైన ఆదమరపు, లేక ఒక తప్పిదము మాత్రమే కాదు అని ఆయన చూపుతాడు. అది అసహ్యమైనది, హేయమైనది, చీదర పుట్టించునది. అది మన శరీరములు మరియు మన ఆత్మలకు కుళ్లుపట్టించు చెడ్డ భ్రష్టత్వం అయ్యున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అది ఎంత ఘోరమైనది అంటే, మనలను రక్షించుట కొరకు దేవుని ఏకైక కుమారుడు మరణించవలసి వచ్చింది.

యెషయా 64:6లో యెషయా యొక్క పాపమును గూర్చి మాట్లాడుతూ, ప్రజలు అపవిత్రులు అయ్యారు అని ప్రవక్తయైన యెషయా చెప్పాడు. వారు నీతి క్రియలు అని ఎంచినవి కూడా మురిగిగుడ్డలు అయ్యున్నవి. మరియు వారి పాపమునకు ఫలితముగా, ప్రజలు కృశించిపోతున్నారు. యేసు పరిసయ్యులను మరియు న్యాయవాదులను గద్దించుటకు కూడా కారణము ఇదే. మత్తయి 23:27లో, ఆయన వారిని శవములతోను, మురికితోను నిండియున్న సున్నముకొట్టిన సమాధులతో పోల్చాడు.

రోమా. 7లో, పాపము యొక్క అసహ్యత మన మారుమనస్సు మరియు రక్షణలోనికి నడిపించు విధానమును పౌలు వివరించుటకు ప్రయత్నించాడు. ఆ అధ్యాయము యొక్క నేపథ్యములో, అవిశ్వాసులలో దేవుని పరిశుద్ధమైన, నీతిగల, పవిత్రమైన ధర్మశాస్త్రము పాపమును గూర్చిన అవగాహన కలిగిస్తుంది అని అతడు బోధించాడు. అయితే పాపము ఎంత నీచమైనదో బయలుపరచు విధముగా పరిశుద్ధాత్మ దానిని ఉపయోగించుకొను విధానములో అది అలా చేస్తుంది. రోమా. 7:13లో పౌలు ఇలా వివరించాడు:

> అయితే పాపము ఉత్తమమైన దాని మూలముగా నాకు మరణము కలుగజేయుచు, పాపము పాపమైనట్టు అగుపడు నిమిత్తము, అనగా పాపము ఆజ్ఞమూలముగా అత్యధిక పాపమగు నిమిత్తము, అది నాకు మరణకరమాయెను (రోమా. 7:13).

ఇక్కడ, "ఉత్తమమైనది" మరియు "ఆజ్ఞ" — రెండు ధర్మశాస్త్రమును సూచించుచున్నాయి — పాపము యొక్క నీచత్వమును బయలుపరుస్తున్నాయి అని పౌలు చెప్పాడు.

అనేక విధాలుగా, పునరుజ్జీవనముపొందని మానవులకు పాపము అంత అసౌకర్యము కలిగించదు. మనలను మనము అత్యంత ఉత్తములుగా పరిగణించుకొని, మన నైతిక బలహీనతలను మరియు వైఫల్యములను నిర్లక్ష్యము చేస్తాము. మరియు దీనికి అనేక కారణములు ఉన్నాయి. పాపము సుపరిచితమైనది కాబట్టి, దానిని బట్టి మనము సంతృప్తిని చెందుతాము. పాపము మనము చేయు తప్పును సమర్థిస్తుంది, కాబట్టి మనలను గూర్చి మంచిగా భావించునట్లు అది చేస్తుంది. పాపము మన వాంఛలను నెరవేర్చుతాను అని చెబుతుంది కాబట్టి, అది ఆకర్షనీయమైనది. అయితే మనము పాపమును అంగీకరించుటకు అసలు కారణము మనము స్వయంగా పాపులమైయుండుటయే. మనలను మనము ద్వేషించుకొనుటకు బదులుగా, మిగిలిన లోకమంతటికి న్యాయము తీర్చుటకు మనలను మనము ఒక పరిమాణముగా ఎంచుకుంటాము. దేవుడు చూచు విధముగా మనము విషయములను చూడము, మరియు ఆయన నైతికతకు మనము సమ్మతించము. కాబట్టి, పతనమైన మానవులను దేవుడు చూచు విషయములను చూచునట్లు చేయుట పరిశుద్ధాత్మ కార్యములో ఒక భాగమైయున్నది. మారుమనస్సులో,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు చూచు విధముగా మనము పాపమును — సత్యమును, అందమును మరియు మంచిని ఘోరమైన రీతిలో భ్రష్టము చేసినదిగా — చూచునట్లు ఆత్మ మన కన్నులను తెరుస్తాడు.

పరిశుద్ధాత్మ యొక్క ఒప్పించు రక్షణ కార్యములోని మూడవ విషయము, అది పాపము దేవునికి ఆయాసకరము అయ్యున్నది అను అవగాహనను మనకు కలిగిస్తుంది.

## పాపము యొక్క ఆయాసకరము

పరిశుద్ధాత్మ యొక్క రక్షించు ఒప్పించు కార్యములో, వారి పాపము దేవుని పరిశుద్ధ స్వభావమును ఆటంకపరుస్తుంది అని, ఆయన పరిశుద్ధ నియమమును ఉల్లంఘిస్తుంది అని, మరియు ఆయన ఉగ్రతకు అర్హమైనది అని పాపులకు కనువిప్పు కలుగుతుంది. లేఖనములోని కొన్ని ఉదాహరణలను వినండి. ఎజ్రా 9:6లో, ఎజ్రా ఇలా ప్రార్థించాడు:

> నా దేవా నా దేవా, నా ముఖము నీవైపు ఎత్తి కొనుటకు సిగ్గుపడి ఖిన్నుడనై యున్నాను. మా దోషములు మా తలలకు పైగా హెచ్చియున్నవి, మా అపరాధము ఆకాశమంత యెత్తుగా పెరిగియున్నది (ఎజ్రా 9:6).

యెషయా 59:12లో, ప్రవక్త ఇలా ఒప్పుకున్నాడు:

> మేము చేసిన తిరుగుబాటుక్రియలు నీ యెదుట విస్తరించియున్నవి. మా పాపములు మామీద సాక్ష్యము పలుకుచున్నవి. మా తిరుగుబాటుక్రియలు మాకు కనబడుచున్నవి. మా దోషములు మాకు తెలిసేయున్నవి (యెషయా 59:12).

మరియు యిర్మీయా 14:7లో, యిర్మీయా ఇలా ప్రార్థించాడు:

> యెహోవా, మా తిరుగుబాటులు అనేకములు, నీకు విరోధముగా మేము పాపముచేసితిమి; మా దోషములు మా మీద దోషారోపణ చేయుచున్నవి (యిర్మీయా 14:7).

ఒప్పింపజేయుటలోని ఈ విషయము మనము మన పతనమైన స్థితిని గ్రహించునట్లు చేస్తుంది. దేవుని న్యాయము నిజమైనది అని, మన పాపము మనలను ఆయన తీర్పును పొందునట్లు చేస్తుంది కాబట్టి మనము ఖండించబడినవారమై ఆయన ఉగ్రతకు మరియు శిక్షకు పాత్రులమైయున్నాము అని మనము కనుగొంటాము.

మనము ప్రస్తావించబోవు పరిశుద్ధాత్మ యొక్క రక్షించు ఒప్పింపులోని నాల్గవ సాధారణ విషయము అది పాపము కలిగించు నిరాశను మనకు చూపుతుంది.

## పాపము కలిగించు నిరాశ

పాపము మనలను నిస్పృహలోనికి నడిపిస్తుంది ఎందుకంటే, అది దేవుని సంతోషపరచుటకు లేక ఆయన ఆశీర్వాదములను పొందుకొనుటకు మనలను అసమర్థులనుగా చేస్తుంది. పాపము యొక్క భ్రష్టత్వము వలన, మనలను మనము రక్షించుకొనుట కాదుసరి, దేవుని సంతోషపరచుటకు ఏ కార్యమును చేయలేము. ఇందుమూలముగానే రోమా. 5:6లో పౌలు మనలను బలహీనులు అని పిలచాడు.

> మానవాళి పాపములోనికి పడిపోవుట దేవుని సంతోషపరచు మన సామర్థ్యము మీద పూర్తిగా ప్రభావము చూపింది. పతనమునకు ముందు ఆదాము చేసిన ప్రతి పని — దీనిని గూర్చి ఆలోచన చేయుట చాలా ఆసక్తికరముగా ఉంటుంది — మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తినిన కార్యము మినహా ఆదాము చేసిన ప్రతి పని దేవుని సంతోషపరచింది. కాని ఒకసారి ఆ పాపము చేయబడిన తరువాత, మన హృదయము, మనస్సు, ఆత్మ, మరియు సమస్తములో మన జీవితములు ఒకసారి ప్రభావితము అయ్యిన తరువాత, మనము చేసిన ప్రతిది పాపభరితమైపోయింది. కాబట్టి, మనము చేయు మంచి క్రియలు, లేక మనము “నీతి” క్రియలు అని పిలచునవి కూడా, పాపముతో నిండియున్నవి... ఈ విధంగా, పతనము పూర్తి అయ్యింది. మరియు క్రీస్తు యొక్క కృపా కార్యము లేకుండా, మన దేవుని సంతోషపరచుటకు మరియు ఘనపరచుటకు మనము చేయదగినది ఏమి లేదు.
>
> — డా. జెఫ్ లోమాన్

పాపము మనలను ఈ నిరాశతో కూడిన పరిస్థితిలో ఉంచుతుంది కాబట్టి, క్షమాపణ మరియు రక్షణ కొరకు మనము పూర్తిగా దేవుని కృప మీద ఆధారపడియున్నాము. ఇందుమూలముగానే రక్షణ క్రియల వలనగాక, కృప ద్వారా కలుగుతుంది అని లేఖన రచయితలు ఉద్ఘాటించారు. ఎఫెసీ. 2:8-9లో పౌలు వ్రాసినట్లు:

> మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు (ఎఫెసీ 2:8-9).

పరిశుద్ధాత్మ యొక్క ఒప్పించు కార్యము మనలను ఈ అవగాహనలోనికి నడిపిస్తుంది. మన సొంత యోగ్యతతో రక్షణను వెదకుటలోని నిస్పృహను అది మనకు తెలియపరచి, దేవుని కనికరము మరియు కృప

లేకుండా మన నిస్సహాయతను గుర్తించునట్లు చేస్తుంది. ఫలితంగా, అది మనలను మారుమనస్సులోనికి నడిపిస్తుంది, మరియు దేవుడు మన పాపములను క్షమిస్తాడు అను విశ్వాసమును మనకు కలిగించి, క్రీస్తునందు ఆయన ప్రియమైన బిడ్డలుగా మనలను స్వీకరిస్తాడు అని నమ్మునట్లు చేస్తుంది.

పరిశుద్ధాత్మ మన ఆత్మలను పునరుజ్జీవనపరచుట మరియు పాపమును గూర్చి మనకు ఒప్పింపును కలిగించుట దృష్ట్యా మారుమనస్సును మనము చూశాము కాబట్టి, మనలను నీతిమంతులుగా తీర్చు ఆయన కార్యమును ఇప్పుడు చూద్దాము.

## నీతిమంతులుగా తీర్చుట

ప్రొటెస్టెంట్ వేదాంతశాస్త్రములో, "నీతిమంతులుగా తీర్చుట" అను పదము "ఒక పాపిని అతని లేక ఆమె యొక్క పాప దోషము నుండి నిర్దోషిగా చేసి అతనికి లేక ఆమెకు క్రీస్తు నీతిని ఆపాదించుటకు దేవుడు చేయు న్యాయపరమైన ప్రకటనను" సూచిస్తుంది. "సమర్థన" అను అనుబంధ క్రియాపదము కలిగియున్న "నీతిమంతులుగా తీర్చుట" అను పదము, "నీతిగల" మరియు "నీతి" అను పదములతో సహా *డికయియో* (*dδικαιόω*) అను గ్రీకు క్రియాపదమునకు అనుబంధము కలిగిన పదముల సమూహములో నుండి వెలువడుతుంది. క్రొత్త నిబంధన అంతటిలో, ఈ పదములు దేవుడు పాపులను క్షమించి, ఆయన దృష్టిలో వారిని నీతిమంతులుగా ప్రకటించు దేవుని కార్యమును సూచిస్తుంది. రోమా. 3:30; 4:5; 5:1, 9; 1 కొరింథీ. 6:11; గలతీ. 3:8, 11 మరియు అనేక ఇతర చోట్ల మనము దీనిని చూస్తాము.

అంతేగాక, విశ్వాసము ద్వారా, మన పక్షమున క్రీస్తు అర్పించిన ప్రాయశ్చిత్త బలి ఆధారముగా పాపులు నీతిమంతులుగా తీర్చబడతారు అని లేక నీతిగా ప్రకటించబడతారు అని క్రొత్త నిబంధన స్పష్టముగా బోధిస్తుంది. ఒక ఉదాహరణగా, రోమా. 3:22-24లో, పౌలు ఇలా వ్రాశాడు:

> అది యేసుక్రీస్తునందలి విశ్వాసమూలమైనదై, నమ్ము వారందరికి కలుగు దేవుని నీతియైయున్నది. ... నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు (రోమా. 3:22-24).

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో, నీతిమంతులుగా తీర్చుటను గూర్చి మనము సాధారణంగా క్రీస్తు చేసిన కార్యము దృష్ట్యా ఆలోచన చేస్తాము. ఎందుకంటే, ఆయన ప్రాయశ్చిత్త మరణము మన క్షమాపణ కొరకు న్యాయపరమైన ఆధారమును అనుగ్రహిస్తుంది. మరియు మనము క్షమాపణ పొందిన తరువాత ఆయన పునరుత్థానము మనకు నీతిగల స్థితిని మరియు నూతన జీవితమును అనుగ్రహిస్తుంది. అయితే మనము నీతిమంతులుగా తీర్చబడు కార్యములో పరిశుద్ధాత్మ కూడా ప్రాముఖ్యమైన భూమికను పోషిస్తాడు. క్రీస్తు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కార్యము చారిత్రికమైనది — అందరి కొరకు ఒకే సారి చేయబడినది. అయితే చరిత్ర అంతటిలో పాపులు నీతిమంతులుగా తీర్చబడవలసి యుండినది — క్రీస్తు సమయమునకు ముందు, ఆయన సమయములో మరియు ఆయన సమయము తరువాత. మరియు ప్రతి కాలములో క్రీస్తు కార్యములోని నీతిమంతునిగా తీర్పు లాభములను విశ్వాసికి అనువర్తిస్తూ పరిశుద్ధాత్మ ఈ సమస్యను పరిష్కరిస్తాడు.

1 కొరింథీ 6:11లో పౌలు వ్రాసిన మాటలను వినండి:

> ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి (1 కొరింథీ 6:11).

మనము యేసు నామమున నీతిమంతులుగా తీర్చబడితిమి అని పౌలు ఉద్ఘాటించుచున్నాడు, అనగా ఆయన అధికారము మరియు రక్షణ కార్యము ఆధారముగా మనము నీతిమంతులుగా ప్రకటించబడ్డాము. అయితే మనము ఆత్మలో లేక ఆత్మ ద్వారా నీతిమంతులుగా తీర్చబడితిమి అని కూడా అతడు చెప్పుచున్నాడు, ఎందుకంటే మనకు నీతిని ఆపాదించువాడు ఆయనే. రోమా. 14:17లో కూడా మనము ఇలాంటి విషయమునే చూస్తాము, అక్కడ పౌలు ఇలా సెలవిచ్చాడు:

> దేవుని రాజ్యము ... నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది (రోమా. 14:17).

మన నీతి, లేక నీతిమంతులుగా తీర్చబడుట, మన పక్షమున క్రీస్తు చేసిన ప్రాయశ్చిత్త కార్యము మీద ఆధారపడియున్నది. అయితే దానిని మనకు ఆపాదించు దైవిక వ్యక్తిత్వము ఆత్మ గనుక మనము దానిని పరిశుద్ధాత్మలో అనుభవిస్తాము.

పౌలు తీతుకు వ్రాసిన పత్రికలో, మనకు నీతిని ఆపాదించు పరిశుద్ధాత్మ కార్యమును అతడు మన పునరుజ్జీవనముతో అనుసంధానము చేశాడు. మనము నీతిమంతులుగా తీర్చబడుట మన నీతి వలన కలుగలేదుగాని, క్రీస్తు వలన కలిగినది అని అతడు చెప్పాడు. మరియు మన పునరుజ్జీవనముతో పాటుగా, ఆయన మారుమనస్సు కార్యములోని భాగముగా, పరిశుద్ధాత్మ క్రీస్తు నీతిని మనకు అనువర్తించాడు అని అతడు సూచించాడు. తీతు 3:5-7లో ఈ ఆలోచనను మనము చూస్తాము, అక్కడ పౌలు ఇలా వ్రాశాడు:

> మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, [దేవుని] కనికరము చొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను. మనమాయన కృపవలన నీతిమంతులమని తీర్చబడి, నిత్యజీవమునుగూర్చిన నిరీక్షణనుబట్టి దానికి

> వారసులమగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను (తీతు 3:5-7).

"పరిశుద్ధాత్మ ... మనలను రక్షించెను" అని పౌలు మొదట సెలవిచ్చాడు. కాబట్టి, మనము నీతిమంతులుగా తీర్చబడతాము అని ఆయన చెప్పినప్పుడు, ఆత్మ యొక్క రక్షించు కార్యములో నీతిమంతులుగా తీర్చుట కూడా భాగమైయున్నది అని అతని అర్థమైయున్నది.

వేదాంతవేత్తలు చాలాసార్లు నీతిమంతులుగా తీర్చబడుటను దానిలోని భావార్థక మరియు అభావార్థక విషయముల దృష్ట్యా వర్ణిస్తారు. అభావార్థకముగా, నీతిమంతులుగా తీర్చుట మన పాపములను క్షమించుట ద్వారా మన దోషమును తొలగిస్తుంది, తద్వారా మనమిక దేవుని శిక్షకు పాత్రులము కాము. మన పాపములను క్షమించుటలో పరిశుద్ధాత్మ యొక్క పాలుపంపులను గూర్చి, మనము ఇంతకు ముందు చదివినట్లు, 1 కొరింథీ. 6:11 మరియు తీతు 3:5లో ప్రస్తావించబడినది. ఈ రెండు వచనములు మనలను పాపము నుండి కడుగుటకు ఆత్మ చేయు "శుద్ధి"ని గూర్చి మాట్లాడతాయి.

భావార్థకముగా, నీతిమంతులుగా తీర్చుట మనలను దేవుని దృష్టిలో నీతిమంతులుగా ప్రకటిస్తుంది, తద్వారా దానిలో ఉన్న లాభములతో సహా మనకు నిత్య స్వాస్థ్యమును పొందు హక్కు ఉన్నది. ఎఫెసీ. 1:13-14లో పౌలు ఏమి వ్రాశాడో వినండి:

> క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి ... ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు (ఎఫెసీ. 1:13-14).

పౌలు మనస్సులో ఉన్న స్వాస్థ్యములో రక్షణలోని ఆశీర్వాదములన్నీ భాగమైయున్నవి, మరియు వాటిలో చాలా వరకు ఎఫెసీ. 1:4-12లో ప్రస్తావించబడినవి. ఆ వచనములలో, అతడు పరిశుద్ధాత్మ, కుమారులుగా దత్తతు, విమోచన, క్షమాపణ, దేవుని కృప యొక్క ఐశ్వర్యము, క్రీస్తునందు ఆకాశమునందు మరియు భూమి మీద సమస్త విషయముల యొక్క నెరవేర్పు వంటి విషయములను అతడు ప్రస్తావించాడు. వీటిలో ప్రతి ఒక్కటి క్రీస్తునందు మన స్వాస్థ్యములో భాగమైయున్నది. మరియు వీటిలో ప్రతిదానిని పరిశుద్ధాత్మ మనకు నిర్ధారించాడు.

ఇప్పటివరకు పరిశుద్ధాత్మ మనలను పునరుజ్జీవపరచుట, మన పాపములను ఒప్పింపజేయుట, మరియు మనలను నీతిమంతులుగా తీర్చుట దృష్ట్యా మనము మారుమనస్సును పరిగణించాము. ఇప్పుడు, ఆయన పరిశుద్ధపరచు కార్యములోని ఆరంభ విషయముల మీదికి మన దృష్టిని మళ్లించుదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## పరిశుద్ధపరచుట

సులువైన పదములలో, పరిశుద్ధపరచుట అనగా "ప్రజలను మరియు వస్తువులను పరిశుద్ధపరచు కార్యము" అని అర్థము. ఆత్మ యొక్క పరిశుద్ధపరచు కార్యములో, దేవుని ఉపయోగము కొరకు ప్రజలను వేరుచేయుట, వారిని శుద్ధీకరించుట, దేవుని బయలుపరచబడిన మహిమ ఎదుట నిలువబడుటకు వారిని యోగ్యులుగా చేయుట భాగమైయున్నవి.

> దేవుడు పరిశుద్ధుడు అని బైబిలు వర్ణించునప్పుడు, దేవుడు విశేషమైనవాడు మరియు విభిన్నమైనవాడు అను అర్థమునిచ్చు భావనను హత్తుకుంటుంది. కాబట్టి, దేవుని యొక్క పరిశుద్ధత దేవుడు దైవికమైనవాడు మరియు దేవునికి మనము ఆపాదించు గుణములు మరియు లక్షణములన్నీ ఆయన సృజించిన మానవులకు భిన్నముగా ఉన్నాయి అను సత్యమును ఉద్ఘాటిస్తుంది. కాబట్టి, ఒక రూపకముగా, మనుష్యుల యొక్క పరిశుద్ధతను గూర్చి మనము మాట్లాడునప్పుడు, పాపము నుండి దూరమై వారు సేవించగోరుచున్న దేవుని వలె ఎక్కువగా మార్చబడు ప్రజలను గూర్చి మనము మాట్లాడుచున్నాము.
>
> — డా. సైమన్ వైబర్ట్

"పరిశుద్ధపరచబడుట" అను పదమును లేఖనము విభిన్నమైన విధానములలో ఉపయోగిస్తుంది. ఫలితంగా, వేదాంతవేత్తలు పలు రకముల లేక కోణముగల పరిశుద్ధపరచబడుటను గుర్తిస్తారు. మారుమనస్సు పొందునప్పుడు పరిశుద్ధాత్మ మనకు ఆపాదించు పరిశుద్ధపరచబడు రకమును కొన్నిసార్లు "నిర్దిష్ట పరిశుద్ధపరచబడుట" అని పిలుస్తాము, ఎందుకంటే ఇది కొనసాగు ప్రక్రియగాక ఒకసారి మాత్రమే జరుగు సన్నివేశమైయున్నది. మనము మారుమనస్సు పొందినప్పుడు, పరిశుద్ధాత్మ మనలను వేరుపరచి మనలను క్రీస్తుతో ఐక్యపరచుట ద్వారా శుద్ధిచేస్తాడు. మరియు యేసు పరిపూర్ణముగా పరిశుద్ధుడు కాబట్టి — పరిపూర్ణమైన శుద్ధత కలవాడు కాబట్టి — మనము కూడా పరిశుద్ధపరచబడతాము. యోహాను 17:19లో మన ప్రభువు పలికిన మాటలను వినండి:

> వారును సత్యమందు ప్రతిష్ఠచేయబడునట్లు వారికొరకై నన్ను ప్రతిష్ఠ చేసికొనుచున్నాను (యోహాను 17:19).

మనము పరిశుద్ధపరచబడుట కొరకు యేసు యొక్క పరిశుద్ధత అవసరమైయున్నది ఎందుకంటే మనది ఆయనలో నుండి ప్రవహిస్తుంది. 1 కొరింథీ. 1:30లో పౌలు వ్రాసినట్లు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు (1 కొరింథీ. 1:30).

1 కొరింథీ. 6:11, మరియు హెబ్రీ. 10:10 వంటి అనేక ఇతర క్రొత్త నిబంధన వక్యభాగములు కూడా ఈ ఆలోచనను గూర్చి మాట్లాడతాయి.

నిర్దిష్ట పరిశుద్ధపరచబడుట ద్వారా, మన ప్రభువైన యేసు ప్రస్తుతము మన ఆత్మీయ జీవితమునకు మరియు బలమునకు, మరియు తరువాత సాధారణ పునరుత్థానములో మన భౌతిక జీవితమునకు ఆధారమయ్యాడు. దీనిని మనము లేఖనములో అనేక విధాలుగా చూడవచ్చు. ఉదాహరణకు, యోహాను 15:1-5లో, యేసు తనను తను ద్రాక్షవల్లితోను, విశ్వాసులను ద్రాక్షతీగెలతోను పోల్చాడు. మరియు మన ఆత్మీయ ఐక్యత ద్వారా ఆయన జీవితము మనలో ప్రవహిస్తుంది అనునది ఆయన ఉద్దేశ్యమైయున్నది. 1 కొరింథీ. 6:15-17లో, మన శరీరములు స్వయంగా క్రీస్తులో భాగమైయున్నవి అని, మరియు ఆత్మయందు కూడా మనము ఆయనతో ఏకమైయున్నాము అని వ్రాయబడియుంది. మరియు ఎఫెసీ. 4:15, 16లో పౌలు ఉపయోగించిన రూపకములో మనము ఇలాంటి ఆలోచనలనే చూస్తాము, అక్కడ క్రీస్తు శిరస్సైయున్నాడు మరియు విశ్వాసులు శరీరమైయున్నారు అని అతడు తెలిపాడు.

పరిశుద్ధపరచబడుటలోని ఈ కర్బనసంబంధమైన విషయములు మనము చేయువాటిని, మనము ఆలోచించు మరియు భావించువాటిని, మనము కోరువాటిని, మరియు మనము ప్రేమించువాటిని మార్చివేస్తుంది. అవి మనలో నూతన జీవమును, నూతన స్వాతంత్ర్యములను మరియు నూతన సామర్థ్యములను కలిగిస్తాయి. ఉదాహరణకు, అవి మనలను పాపము బానిసత్వము నుండి విడిపించి, అవిశ్వాసులను ఎల్లప్పుడూ అధిగమించు పాపమును జయించుటకు మనకు శక్తిని అనుగ్రహిస్తాయి.

రోమా 6-8లో, మనము విశ్వసించినప్పుడు పొందు నూతన జీవితమును గూర్చి పౌలు ఎన్నో విషయములను మాట్లాడాడు. మనము పాపము విషయములో మరియు పాపము యొక్క ఏలుబడి విషయములో చచ్చినవారమైయున్నాము. ఫలితంగా, పాపమును ఎదురించుటకు మరియు దేవునికి విధేయులగుటకు సామర్థ్యములను మనము సంపాదించుకుంటాము. రోమా. 7:5-6లో అతడు ఈ మార్పును వర్ణించిన విధానమును వినండి:

> ఏలయనగా మనము శరీరసంబంధులమై యుండినప్పుడు మరణార్థమైన ఫలమును ఫలించుటకై, ధర్మశాస్త్రమువలననైన పాపేచ్ఛలు మన అవయవములలో కార్యసాధకములై యుండెను. ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దానివిషయమై చనిపోయినవారమై ... ఆత్మానుసారమైన నవీనస్థితి గలవారమై సేవచేయుచున్నాము (రోమా. 7:5-6).

రోమా. 8:9లో అతడు ఇలా సెలవిచ్చాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుని ఆత్మ మీలో నివసించియున్నయెడల మీరు ఆత్మస్వభావము గలవారేగాని శరీర స్వభావము గలవారు కారు (రోమా. 8:9).

నిర్దిష్ట పరిశుద్ధపరచబడుటలో, పాపము అధిగమించలేని విధముగా పరిశుద్ధాత్మ మనలను పునర్నిర్మిస్తాడు, తద్వారా మనము క్రీస్తును పోలియుండునట్లు స్వతంత్రులము చేయబడతాము.

ఒక క్రొత్త ఆరంభము నుండి లబ్దిని పొందు అనేకమంది మనకు తెలుసు. కొన్నిసార్లు మనము అనుబంధమును సరిగా నిర్వర్తించియుండకపోవచ్చు. లేక మనము పని చేయు స్థలములో పెద్ద తప్పిదములను చేసియుండవచ్చు. లేక చట్టమునకు మనము చిక్కియుండవచ్చు. సరే, దేవునితో అవిశ్వాసుల యొక్క అనుబంధము విషయములో కూడా ఇలాంటిదే వాస్తవమైయున్నది. మనము ఈ లోకములోనికి ప్రవేశించినప్పుడే, మనము పాపము ద్వారా భ్రష్టులమై దేవుని శిక్షకు పాత్రులమైయుంటాము. అయితే మారుమనస్సు మనకు ఒక నూతన ఆరంభమును ఇస్తుంది. పరిశుద్ధాత్మ మనకు ఒక క్రొత్త జీవితమును, మన పాపమునకు ప్రతిగా క్రొత్త విరిగున మనస్సును, దేవుని ఎదుట ఒక నూతన స్థితిని, ఆయనకు ఆనందముగా విధేయత చూపు క్రొత్త హృదయమును అనుగ్రహిస్తాడు. ఈ నూతన ఆరంభమును బట్టి ప్రతి విశ్వాసి కృతజ్ఞత చూపి, మనకు ఇవ్వబడిన క్రొత్త జీవితము మరియు పిలుపునకు అనుగుణంగా జీవించ బద్ధులమైయున్నాము.

మన మారుమనస్సులో పరిశుద్ధాత్మ యొక్క కార్యమును చూశాము కాబట్టి, మన వ్యక్తిగత క్రైస్తవ జీవనములో అయన యొక్క కొనసాగు భూమికను ఇప్పుడు చూద్దాము.

## క్రైస్తవ జీవనము

మనము ఇంతకు ముందే చూసినట్లు, మనము మొట్టమొదటిగా రక్షింపబడినప్పుడు మాత్రమే పరిశుద్ధాత్మ విశ్వాసులలో చేయు అనేక కార్యములు ఉన్నాయి. మరియు వీటిని ఏనాడు పునరావృతం చేయవలసిన పని లేదు. ఆయన మన ప్రాణములను ఒకసారి మాత్రమే పునరుజ్జీవపరచవలసియున్నది. ఆయన విశ్వాసుల పాపములను తరచుగా ఒప్పింపజేయునప్పటికీ, క్రీస్తును మన రక్షకునిగా స్వీకరించునట్లు పురికొల్పు విధముగా మాత్రం మన మారుమనస్సు సమయములో మాత్రమే ఒప్పింపజేస్తాడు. ఆయన నీతిని మనకు ఒకసారి మాత్రమే ఆపాదిస్తాడు, మరియు ఒకసారి మనము నీతిమంతులముగా తీర్చబడిన తరువాత మనము ఆ స్థితిని ఇక ఏనాడు కోల్పోము. నిర్దిష్ట పరిశుద్ధపరచబడుటలో మనము పొందు నూతన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

జీవితమును గూర్చి కూడా ఇదే మాటను చెప్పవచ్చు. అయితే ఆత్మ కార్యములోని అనేక ఇతర విషయములు విశ్వాసులుగా మన జీవితములలో కొనసాగుతాయి.

ఈ పాఠములో, పరిశుద్ధాత్మ మీద ఆధారపడు మన కొనసాగు రక్షణ లేక క్రైస్తవ జీవనములోని నాలుగు విషయములను మనము ప్రస్తావిద్దాము. మొదటిగా, ఆత్మ మనలో నివసించుటను ప్రస్తావిద్దాము. రెండవదిగా, ఆయన పరిశుద్ధపరచు కార్యములో కొనసాగు విషయములను గూర్చి మనము మాట్లాడదాము. మూడవదిగా, మన కొరకు విజ్ఞాపనము చేయుట ద్వారా ఆయన కార్యములను చేస్తాడు అని మనము చూద్దాము. మరియు నాలుగవదిగా, మన అంతిమ రక్షణను నిశ్చయపరచుటకు గాను ఆయన మనలను భద్రపరచు విషయము మీద దృష్టిపెడతాము. ముందుగా ఆయన నిలిచియుండు సన్నిధిని చూద్దాము.

## నిలిచియుండు

పరిశుద్ధాత్మ నిలిచియుండుటను “విశ్వాసులతో ఆయన విశేషమైన సన్నిధి, మరియు ఆత్మీయ ఐక్యత” అని నిర్వచించవచ్చు. దేవునిగా పరిశుద్ధాత్ముడు సర్వవ్యాపి అయ్యున్నాడు — అనగా ఆయన సృష్టిలోని ప్రతి చోట ఒకే సమయములో ఉనికిలో ఉండగలడు. అయితే ఆయన తన సన్నిధిని అన్ని చోట్ల, అన్ని వేళల ఒకే విధముగా వ్యక్తపరచడు. మరియు ఆయన విశ్వాసులలో నివసించుట ఆయన తన సన్నిధిని వ్యక్తపరచు అత్యంత వ్యక్తిగతమైన, సన్నిహితమైన మరియు బలమైన మార్గములలో ఒకటైయున్నది.

రక్షణలోని ఒక అద్భుతమైన వాస్తవము ఏమిటంటే, దేవుడు తానే స్వయంగా మనలో నివసిస్తాడు. ఒకసారి మారుమనస్సులో ఆత్మ మనలను పరిశుద్ధపరచిన తరువాత, మనము ఆయన సన్నిధి నిలిచియుండుటకు అర్హమైన పాత్రలము అవుతాము. మరియు ఆయన ఎంతో ప్రేమించుచున్నాడు కాబట్టి, మరియు మన హృదయములను మరియు మనస్సులను మేలు కలిగించునట్లు ప్రభావితము చేయాలని ఆయన నిర్ధారించుచున్నాడు కాబట్టి, ఆయన మనలో నివసించుచు ఎన్నడును మనలను విడిచిపెట్టడు.

పరిశుద్ధాత్మ మనలను పునరుజ్జీవపరచినప్పుడు, ఆయన కేవలం మన ఆత్మలను బాగుచేసి మనంతట మనము జీవించునట్లు మనలను విడిచిపెట్టడు. బదులుగా, ఆయన మనలో నివసిస్తాడు. ఈ విషయాన్ని మనము 1 కొరింథీ 6:19, 2 తిమోతి 1:14 మరియు యాకోబు 4:5 వంటి చోట్ల చూడవచ్చు. మరియు ఆయన నిలిచియుండు సన్నిధి మన ఆత్మలకు జీవమును అనుగ్రహిస్తుంది. రోమా. 8:9-11లో పౌలు చెప్పిన మాటలను వినండి:

> దేవుని ఆత్మ మీలో నివసించియున్నయెడల మీరు ఆత్మస్వభావము గలవారేగాని శరీర స్వభావము గలవారు కారు. ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయనవాడు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> కాదు. క్రీస్తు మీలోనున్నయెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ ఆత్మ నీతి విషయమై జీవము కలిగియున్నది. మృతులలోనుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల, మృతులలోనుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపజేయును (రోమా. 8:9-11).

ఇక్కడ, తన పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తు మనలో నివసిస్తాడు అని పౌలు సూచించుచున్నాడు. మరియు ఆ ఆత్మ యొక్క నిలిచియుండు సన్నిధి మనకు ఇప్పుడు ఆత్మీయ జీవితమును, మరియు భవిష్యత్తులో భౌతిక పునరుత్థానమును కలిగిస్తుంది.

ఆయన నివసించు విధానమునకు దగ్గర సంబంధము కలిగియున్న పరిశుద్ధాత్మ కార్యమును గూర్చి కూడా లేఖనము మాట్లాడుతుంది, మరియు క్రొత్త నిబంధన దీనిని పరిశుద్ధాత్మ నింపుదల అని పిలుస్తుంది. ఆత్మ యొక్క నింపుదలను సంఘములోని పలు శాఖలు పలు విధములుగా అర్థము చేసుకుంటాయి. అయితే మనమంతా కనీసం రెండు విషయములను గూర్చి సమ్మతించవచ్చు. మొదటిది, పరిశుద్ధాత్మ ఎల్లప్పుడూ నిజమైన విశ్వాసులలో నివసిస్తాడు. మరియు రెండవది, ఆయన నింపుదల, లేక మన జీవితముల మీద ఆయన ప్రభావము యొక్క పరిమాణము భిన్నముగా ఉంటుంది. కొన్ని సమయములలో ఆయన మనలను ఇతర సమయముల కంటే బలమైన రీతులలో ప్రభావితము చేస్తాడు. ఇందుమూలముగానే లేఖనము మనకు దేవుని ఆత్మతో నివసించండి అని చెప్పదుగాని, పరిశుద్ధాత్మతో నింపబడియుండుడి అని ఆజ్ఞాపిస్తుంది. ఎఫెసీ. 5:18లో అపొస్తలుడైన పౌలు ఈ క్రింది విధంగా చెబుతున్నాడు:

> మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే ఆత్మ పూర్ణులైయుండుడి (ఎఫెసీ. 5:18).

ఆత్మ మనలను నింపినప్పుడు, ఆయన మన మీద గొప్ప, మరియు కొన్నిసార్లు అసాధారణమైన ప్రభావమును చూపుతాడు. మన హృదయములు ఆనందముతోను, కృతజ్ఞతతోను, తోటి క్రైస్తవుల పట్ల ప్రేమతోను ఉప్పొంగుతాయి. లేక గలతీ. 5:22, 23లో పౌలు సెలవిచ్చినట్లు, మనము ఆత్మ ఫలమును గొప్ప పరిమాణములో చూస్తాము.

పరిశుద్ధాత్మ యొక్క నింపుదల మరియు నివాసము ద్వారా, రోమా. 8:5-9లో పౌలు బోధించిన విధముగా దేవుడు ఆమోదించు కార్యములను చేయుటకు విశ్వాసులు శక్తిని పొందుతారు. మనము సరియైన రీతిలో ఆరాధన చేయుచు, నిజమైన సమర్పణతో ఆయనను సమీపిస్తు, నిజాయితీగా ఆయనను వేడుకొనగలుగుతాము. యోహాను 4:24లో యేసు సెలవిచ్చినట్లు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దేవుడు ఆత్మగనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను (యోహాను 4:24).

ఫిలిప్పీ. 3:3లో పౌలు చెప్పినట్లు:

> [మనము] … దేవునియొక్క ఆత్మవలన ఆరాధించు[వారము] (ఫిలిప్పీ. 3:3).

అవిశ్వాసులు బాహ్యముగా దేవుని ఆరాధించు సామర్థ్యమును కలిగియున్నారు. వారు ప్రార్థనలు చేయగలరు, కానుకలు తీసుకొని రాగలరు, పాటలు పాడగలరు, ప్రసంగించగలరు మరియు బోధించగలరు. అయితే దేవునికి ఆమోదయోగ్యమైన రీతులలో వారు వీటిని చేయలేరు. వారి వేషధారణ, పాపము మరియు ఆత్మీయ మరణము వారి ఆరాధన దేవునిని సంతోషపరచునదిగా ఉండకుండా ఆటంకపరుస్తుంది. అయితే నిలిచియుండు ఆత్మ ద్వారా, ఆత్మ యొక్క అంతరంగ నడిపింపు మరియు ప్రోత్సాహము ద్వారా, దేవుని వ్యక్తిత్వమును, కార్యములను మరియు గుణములను గుర్తించి, ఘనపరచు విధానములలో విశ్వాసులు సరియైన రీతులలో ఆయనను ఆశ్రయించగలరు.

ఇప్పుడు, క్రొత్త నిబంధన యుగములో మాత్రమే పరిశుద్ధాత్మ విశ్వాసులలో నివసించాడు అను పొరపాటు ఆలోచనను కొన్నిసార్లు క్రైస్తవులు కలిగియుంటారు అని ఇక్కడ మనము ప్రస్తావించవలసియున్నది. అయితే పాత నిబంధనలోని విశ్వాసులు నిశ్చయముగా పునరుజ్జీవనము పొందినవారైయున్నారు. మరియు పరిశుద్ధాత్మ వారిలో కూడా నివసించెను కాబట్టి మాత్రమే ఇది వాస్తవమైయున్నది. మరియు పాత నిబంధన విశ్వాసుల విషయములో వాస్తవములైయున్న అనేక ఇతర విషయములు కూడా పరిశుద్ధాత్మ యొక్క నివాసము మీదనే ఆధారపడియున్నవి: వారికి విశ్వాసము ఉండినది. వారు దేవునిని సంతోషపరచు కార్యములను చేశారు. వారు సరియైన రీతిలో ఆరాధన చేశారు. మరియు వారు తమ జీవితములలో ఆత్మ ఫలమును కలిగియుండిరి. క్రొత్త నిబంధనలో ఉన్నతమైన రీతిలో బయలుపరచబడిన పరిశుద్ధాత్మ పరిచర్యలోని విషయములు కూడా ఖచ్చితముగా ఉన్నాయి. కాని, ప్రతి యుగములోను నిలిచియుండు విశ్వాసులు ఆయన కార్యములో భాగమైయున్నారు.

దీనికి తోడు, పరిశుద్ధాత్మ యొక్క నిలిచియుండు సన్నిధి విశ్వాసులకు దేవుని ప్రత్యక్షతలోనికి మెళకువను కలిగిస్తుంది. 1 కొరింథీ. 2:12-16లో పౌలు వ్రాసినట్లు:

> దేవునివలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము… దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము… మనుష్యజ్ఞానము నేర్పుమాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయ ములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి, అవి ఆత్మానుభవముచేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు (1 కొరింథీ. 2:12-16).

మునుపటి పాఠములలో ఒకదానిలో మనము చర్చించినట్లు, పరిశుద్ధాత్మకు అనుసంధానపరచు రెండు రకముల ఆత్మీయ మెళకువలను వేదాంతవేత్తలు గుర్తిస్తారు: వెలిగింపజేయుట అనగా:

> ప్రధానముగా అభిజ్ఞా రూపమైన జ్ఞానము లేక అవగాహన అను దైవిక వరము

మరియు అంతరంగ నడిపింపు అనగా:

> ప్రధానముగా భావనాత్మక లేక సహజజ్ఞాన రూపమైన జ్ఞానము లేక అవగాహన అను దైవిక వరము

ఈ రెండు సందర్భములలో, ఆత్మ యొక్క నివసింపు మనకు దేవుని ప్రత్యక్షత మరియు మన పట్ల ఆయన కలిగియున్న తలంపులలోనికి మనకు మెళకువను అనుగ్రహిస్తుంది.

> పరిశుద్ధాత్మ విశ్వాసులకు ఒక నిధిగా, వారి జీవితములలో దేవుని శక్తిగా, జ్ఞానముగా, వారి జీవితములలో "దేవుని మనస్సు"గా, వారి జీవితములలో దేవుని సన్నిధిగా ఇవ్వబడినాడు ఎందుకంటే, అవును, పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడు... ఆయన ఆత్మ వచ్చినప్పుడు — ఇది యోహాను సువార్త యొక్క ముగింపులో వ్రాయబడియున్నది — లోకమును పాపమును మరియు నీతిని గూర్చి ఒప్పింపజేసి అపొస్తలులను, తద్వారా తరువాత విశ్వాసులను సర్వసత్యములోనికి నడిపిస్తాడు అని యేసు సెలవిచ్చాడు. కాబట్టి, ఆత్మ మన జీవితములను నడిపించుటకు దేవుని యొద్ద నుండి వచ్చిన సహాయకునిగా పని చేస్తాడు. కాబట్టి, ఆత్మ అనగా స్వయంగా దేవుడు మనతో మాట్లాడుచున్నట్లు, దేవుడు ఈ పనిని లేక ఆ పనిని లేక మరొక పనిని చేయమని మనలను అడుగుతున్నట్లు మనము అనేకసార్లు అనుభవిస్తాము. మరియు అది నిజమైన అనుబంధమైయున్నది, దేవుడు విశ్వాసితో కలిగియున్న వాస్తవిక వ్యక్తిగత అనుబంధమైయున్నది.
>
> — డా. అలెన్ హల్బెర్గ్

మన క్రైస్తవ జీవనము నేపథ్యములో ఆత్మ యొక్క నిలిచియుండు సన్నిధిని గూర్చి ఇప్పటి వరకు మనము మాట్లాడాము కాబట్టి, ఇప్పుడు ఆయన కొనసాగు పరిశుద్ధపరచు కార్యమును విశదీకరిద్దాము.

## పరిశుద్ధపరచుట

మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, పరిశుద్ధపరచబడుటను గూర్చి, మారుమనస్సు పొందినప్పుడు మనము పొందుకొనిన నిర్దిష్ట పరిశుద్ధపరచబడుటతో సహా అనేక విధానములలో మాట్లాడవచ్చు. అయితే మరొక రకమైన పరిశుద్ధపరచబడుట ఉన్నది, మరియు ఈ పాఠములో మన ఉద్దేశ్యముల కొరకు, దానిని మనము "కొనసాగు పరిశుద్ధపరచబడుట" అని పిలుద్దాము. మన జీవిత కాలమంతా మనము ఈ విధమైన పరిశుద్ధపరచబడుటను అనుభవిస్తాము, ఎందుకంటే మన కొనసాగు పాపము తరచుగా క్షమాపణ మరియు శుద్ధీకరణను కోరుతుంది.

ప్రతి విశ్వాసి పాపము చేస్తాడు. వాస్తవానికి, మనము అనుదినము పాపము చేస్తాము. ఒకవేళ మీరు పాపము చేయరు అని ఆలోచిస్తే, వాస్తవానికి మీరు నమ్మాలని, మాట్లాడాలని, చేయాలని, లేక జీవించాలని దేవుడు ఆశించు విధానమును గూర్చి మీరు ఇంకా సరిగా ఆలోచించలేదు అని అర్థము. అయితే శుభవార్త ఏమిటంటే, మనము పాపము చేసిన ప్రతిసారి, పరిశుద్ధాత్మ మనకు క్షమాపణను ఆపాదించుటకు, పాపము యొక్క అవినీతి ప్రభావముల నుండి మనలను శుద్ధిచేయుటకు సిద్ధముగా ఉంటాడు. అనగా మనము మరలా పాపము చేయమని, లేక మన పాపమునకు కలుగు భూలోక పరిణామాలను మనము తప్పించుకుంటాము అని దీని అర్థము కాదు. అయితే దేవుడు మనలను ప్రేమించుటను కొనసాగించుచున్నాడు అని, మనలను మొట్టమొదటిగా పునరుజ్జీవపరచినప్పుడు ఆయన ఆరంభించిన రక్షణ కార్యమును కొనసాగించుచున్నాడు అని దీని అర్థమైయున్నది.

పరిశుద్ధాత్మ మనలను పునరుజ్జీవపరచినప్పుడు, ఆయన మన జీవితములలో నుండి పాపము యొక్క భ్రష్టత్వమును మరియు ప్రభావమును పూర్తిగా తొలగించడు. రోమా. 7:14-25లో పౌలు వివరించినట్లు, మనలో నివసించు పాపము మనలో నివసించు పరిశుద్ధాత్మతో పోరాడుతూ ఉంటుంది. రోమా. 7:23, గలతీ. 5:17, మరియు 1 పేతురు 2:11 వంటి చోట్ల లేఖనము ఈ సంఘర్షణను యుద్ధము అని పిలుస్తుంది. అయితే ఆత్మ మనలో నివసిస్తాడు మరియు మనలో కార్యములను చేస్తాడు అనునది శుభవార్త అయ్యున్నది. కాబట్టి, పాపము యొక్క ప్రభావము వలన మనము పడిపోతు ఉన్నప్పటికీ, ఆత్మ ప్రభావము వలన మనము సత్క్రియలను కూడా చేస్తాము. ఫిలిప్పీ. 2:13లో పౌలు చెప్పినట్లు:

> మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే (ఫిలిప్పీ. 2:13).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము విధేయత చూపుటకు ప్రయత్నించునప్పుడు అడుగు “ఎందుకు” మరియు “ఎలా” అను ప్రశ్నలకు జవాబులను దేవుడు మనకు పరిశుద్ధాత్మలో అనుగ్రహించాడు. “ఏమిటి” అను ప్రశ్నకు — అనగా “దేవుని సంతోషపరచుటకు మనము ఏమి చేయాలి?” అను ప్రశ్నకు — పాత మరియు క్రొత్త నిబంధనలో, అనగా బైబిలులో ఇవ్వబడిన ఆజ్ఞలు జవాబిస్తాయి. అయితే “ఎందుకు?” అను ప్రశ్నతో మనము పోరాడుతుంటాము. నేను ఎందుకు విధేయత చూపాలి? దేవునికి విధేయత చూపునట్లు నన్ను ఏమి పురికొల్పుతుంది? మరియు పరిశుద్ధాత్మ నన్ను కృపను గూర్చి తలంచునట్లు, క్రీస్తు ప్రేమ వైపుకు ఆకర్షించబడునట్లు చేస్తాడు అని, పరిశుద్ధాత్మ నాకు వాంఛను కలిగిస్తాడు అని పౌలు చెబుతున్నాడు. అయితే దేవునికి ఇష్టానుసారమైన రీతిలో నేను పనులను చేయాలని ఆశించినప్పుడు, “నేను వాటిని ఎలా చెయ్యాలి?” అను ప్రశ్నను ఎదుర్కొనుచు ఉంటాను, ఎందుకంటే నాలో బలహీనత ఉన్నది. పౌలు దీనిని రోమా. 7లో వివరించుచు, సందిగ్ధతను వర్ణిస్తూ, దేవుని ధర్మశాస్త్రము సరియైనది అని తెలిసి, అది మంచిదని సమ్మతించి, తనలో వేరొక నియమము పని చేయుటను కనుగొని నిరాశ చెందు వ్యక్తిని గూర్చి మాట్లాడతాడు ... మరియు అతడు దేవుడు పిలచిన కార్యమును లేక ఆయనకు ఇష్టమైన కార్యములను చేయుటలో విఫలమవుతాడు. రోమా. 8లో, పౌలు దీనికి జవాబు ఇస్తూ అంటాడు, ధర్మశాస్త్రము బలహీనమైనది అయినా, అది కేవలం ఆజ్ఞలను మాత్రమే ఇవ్వగలదుగాని హృదయములను మార్చలేదు, కాని పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు ఇప్పుడు మనలను స్వతంత్రులనుగా చేశాడు, మరియు ఇప్పుడు క్రీస్తు మరణము ద్వారా, మరియు ఆత్మ శక్తి ద్వారా, ఆత్మలో నడుచుచుండగా ఇప్పుడు మనము విధేయులము కాగలము. ధర్మశాస్త్రము యొక్క నీతిగల అవసరత మనయందు నెరవేర్చబడినది, ఎందుకంటే మనము శరీర మూలముగా — అనగా మన యొక్క నిస్సహాయమైన మానవ స్వభావములో — గాక ఆత్మ యొక్క శక్తిలో నడుచుచున్నాము. పౌలు ఫిలిప్పీ. 2లో ఉన్న ఆ చిన్న మాటలో ఇదే ఆలోచనను కలిగియున్నాడు. “తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు” ఆయనే.

— డా. డెన్నిస్ ఈ. జాన్సన్

మన కొనసాగు పరిశుద్ధపరచబడుట మనము పాపము చేసినప్పుడు పరిశుద్ధాత్మ మనకు క్షమాపణను మరియు శుద్ధీకరణను తరచుగా అనువర్తించు ప్రక్రియ అయ్యున్నది, మరియు ఈ ప్రక్రియ మనలను తరచుగా పాపముల నుండి నీతి వైపునకు తిప్పుతుంది. ఆదర్శవంతముగా, మన జీవితములు కొనసాగుచుండగా ఈ ప్రక్రియ మనలను దేవునికి మరి ఎక్కువ విధేయులనుగా చేయాలి. ఎఫెసీ. 4:13, కొలస్సీ. 4:12, హెబ్రీ. 5:14, మరియు అనేక ఇతర చోట్ల లేఖనము ఈ జీవిత కాల పురోగతిని "పరిపక్వత" అని పిలుస్తుంది. ఒక ఉదాహరణగా, యాకోబు 1:4లో మనము ఇలా చదువుతాము:

> మీరు సంపూర్ణులును, అనునాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి (యాకోబు 1:4).

పరిశుద్ధాత్మ యొక్క ప్రభావము ద్వారా, ఈ పరిపక్వత చెందు ప్రక్రియ విశ్వాసుల జీవితములలో ఆత్మీయ ఫలితములను కలిగిస్తుంది.

లేఖనమందంతటా, ఈ ఫలితములను వర్ణించుటకు ఫలము అను రూపకము ఉపయోగించబడింది. మత్తయి 3:8-10లో బాప్తిస్మమిచ్చు యోహాను పరిసయ్యులను మరియు సద్దూకయ్యులను ఖండించిన సందర్భములో దీనిని మనము చూస్తాము. మత్తయి 7:16-20లో కొండ మీద ప్రసంగములో నిజమైన మరియు అబద్ధ విధేయతను గూర్చి యేసు చేసిన బోధనలలో దీనిని మనము చూస్తాము. యోహాను 15:1-16లో సత్క్రియలను గూర్చి యేసు చేసిన బోధలలో ఇది ఒక కీలకమైన భాగమైయున్నది. మరియు మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, గలతీ. 5లో, ఆయన నివసించు జీవితములలో ఆత్మ కనుపరచు ఒక విశేషమైన ఫలమును పౌలు వర్ణించాడు. గలతీ 5:17-25లో పౌలు వ్రాసిన మాటలను వినండి:

> శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును ... అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము ... క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు. మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము (గలతీ. 5:17-25).

గలతీ. 5లో ఆత్మ ఫలమును గూర్చి పౌలు చేసిన సంభాషణ రోమా. 6-8లోని అతని బోధలను పోలియున్నది. రెండు చోట్ల, మన వాంఛల మీద ఆత్మ మరియు పాపము కలిగియున్న పలు ప్రభావములను అతడు వ్యత్యాసపరిచాడు. మరియు దేవునికి హృదయపూర్వకముగా విధేయులగుటకు మరియు నీతిగల గుణములను కనుపరచుటకు ఏకైక మార్గము పరిశుద్ధాత్మ నిలిచియుండుటయే అని అతడు వివరించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కొన్నిసార్లు క్రైస్తవులు ఆత్మ ఫలమును ఆత్మ వరములతో తప్పుగా సరిపోల్చుతారు. మన మునుపటి పాఠములో మనము చూసినట్లు, క్రొత్త నిబంధనలోని ప్రతి విశ్వాసికి పరిశుద్ధాత్మ విభిన్నమైన వరములను అనుగ్రహిస్తాడు. అయితే ఆత్మ ఫలము విశ్వాసులందరిలో ఆత్మ కలిగించు విధేయతగల జీవితము అయ్యున్నది. కాబట్టి, మన జీవితములన్నిటిలో ఇది ఒకే విధముగా ఉంటుంది.

ఇప్పుడు, విశ్వాసులలో ఆత్మ యొక్క కొనసాగు పరిశుద్ధపరచు కార్యమును గూర్చి మనము ఆలోచన చేసినప్పుడు, కొన్ని వేదాంతశాస్త్ర సంప్రదాయములు "పురోగమన పరిశుద్ధపరచబడుట"ను గూర్చి మాట్లాడతాయి అని మనము ప్రస్తావించాలి. మనము పరిశుద్ధతలో పురోగమనము చెందుతూ, మన క్రైస్తవ జీవితములలో మరి ఎక్కువగా దైవికమైనవారిగా అవుతాము అను ఆలోచనను ఈ పదము సూచిస్తుంది. క్రైస్తవులు పురోగమనము చెందుతూ ఆత్మీయ పరిపక్వత పొందాలి మరియు మనము మరిఎక్కువ ఫలమును ఫలించాలి అను మాట వాస్తవమే. అయితే నిజమైన విశ్వాసులు కూడా ఈ విధముగా ఎదుగుటలో విఫలమవుతారు. పరిశుద్ధపరచబడుటలోని విషయములను 2 పేతురు 1:5-9లో పేతురు వర్ణించిన విధానమును వినండి:

> ఆ హేతువుచేతనే మీమట్టుకు మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, భక్తియందు సహోదరప్రేమను, సహోదరప్రేమయందు దయను అమర్చుకొనుడి. ఇవి మీకు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండ చేయును. ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచి పో[యెను]... (2 పేతురు 1:5-9).

పరిశుద్ధపరచబడిన గుణములను గూర్చి పేతురు ఇచ్చిన పట్టిక పౌలు ఇచ్చిన ఆత్మ ఫలముల పట్టికను పోలియున్నది. మరియు ఈ గుణములు మనలో విస్తరించాలి అని కూడా అతడు చెబుతున్నాడు. మరొక మాటలో, అవి మనలో పురోగమనము *చెందాలి*. అయితే, మన సొంత పొరపాటు వలన, విశ్వాసులు కూడా ఈ ఫలమును లేకుండా ఉంటారు అని కూడా అతడు చెబుతున్నాడు.

> ఆయన స్వచిత్తమును ఆశించుటను మరియు దానిని అనుసరించి కార్యములను చేయుటను పరిశుద్ధాత్మ కలిగిస్తాడు అని బైబిలు చెబుతుంది, ఆయితే మనము కూడా ప్రతి విధమైన ప్రయత్నమును చేయాలని కూడా లేఖనములోని పలు భాగములలో మనము చదువుతాము. మన పరిశుద్ధపరచబడుటలో మనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> వివేకముగలవారముగా ఉండాలని మనకు ఆజ్ఞ ఇవ్వబడినది, కాబట్టి పరిశుద్ధాత్మ మనలో ఆశలను కలిగిస్తాడు అని, దేవుడు కోరిన వాటిని చేయు సామర్థ్యమును అనుగ్రహిస్తాడు అని మనము చూస్తాము. అయితే, కష్టపడుట ద్వారా, కృపా మూలములను ఉపయోగించుట ద్వారా, శోధనను ఎదురించుటకు ఎల్లప్పుడూ మెలుకువగా ఉండుట ద్వారా విశ్వాసి స్పందించాలి, తద్వారా అతడు ప్రభువు యొక్క కృపలో ఎదగగలుగుతాడు.

— డా. డేవిడ్ కొర్రే, D.Min., అనువాదము

నిలిచియుండు సన్నిధి మరియు మన కొనసాగు పరిశుద్ధపరచబడుట దృష్ట్యా మన క్రైస్తవ జీవితములో పరిశుద్ధాత్మ యొక్క భూమికను గూర్చి మాట్లాడాము కాబట్టి, మన పక్షమున ఆయన చేయు విజ్ఞాపనమును ఇప్పుడు చూద్దాము.

## విజ్ఞాపనము

విజ్ఞాపనము అనగా "విశ్వాసుల కొరకు తండ్రి ఎదుట విన్నపము" చేయు పరిశుద్ధాత్మ కార్యము అయ్యున్నది. ఇది ఒక వ్యక్తి బెదిరించబడినప్పుడు లేక గాయపరచబడినప్పుడు ఆ వ్యక్తిని సమర్థించు; లేక మరొకరికి సహాయము చేయమని ఒక వ్యక్తిని కోరినప్పుడు; లేక ఒకని స్వస్థత, క్షమాపణ లేక ఆశీర్వాదము కొరకు మనము ప్రార్థించునప్పుడు మానవులు చేయు పనిని పోలియున్నది. రోమా. 8:26-27లో ఆత్మ చేయు విజ్ఞాపనమును గూర్చి పౌలు ఇచ్చిన వర్ణనను వినండి:

> అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. మరియు హృదయములను పరిశోధించువాడు ఆత్మయొక్క మనస్సు ఏదో యెరుగును; ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు (రోమా 8:26-27).

దేవుడు మన హృదయములను యెరిగియున్న విషయమును గూర్చి లేఖనము మాట్లాడునప్పుడు కొన్నిసార్లు, అది తీర్పును గూర్చిన అపాయమును కూడా కలిగియుంటుంది. యిర్మీయా 4:14, 1 కొరింథీ. 4:5, మరియు హెబ్రీ. 4:12 వంటి చోట్ల దీనిని మనము చూస్తాము. అయితే విశ్వాసుల విషయములో, క్రీస్తు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మన శిక్షావిధిని తొలగించాడు. కాబట్టి, ఆత్మ మన హృదయములను పరీక్షించినప్పుడు, అది ఎల్లప్పుడూ మన మేలు కొరకు అవుతుంది. మనము వ్యక్తపరచలేని అవసరతలను ఆయన చూసి, వాటిని మన కొరకు వ్యక్తపరుస్తాడు. మనము అసలు గుర్తించని పాపమును ఆయన చూసి, మన పక్షమున క్షమాపణను కోరతాడు. మనము చేయవలసియుండి చేయలేని విధముగా ఖచ్చితముగా ఆయన ప్రార్థిస్తాడు. మరియు ఈ విజ్ఞాపనము ఎల్లప్పుడూ సఫలీకృతమవుతుంది. ఎందుకని? ఎందుకంటే, పౌలు సెలవిచ్చినట్లు, ఆత్మ ఎల్లప్పుడూ దేవుని చిత్తాను సారముగా విజ్ఞాపనము చేస్తాడు. అంతేగాక, ఆత్మ స్వయంగా దేవుడైయున్నాడు గనుక తండ్రి ఎల్లప్పుడూ ఆత్మ యొక్క ప్రార్థనలను గౌరవిస్తాడు అని మనము చెప్పవచ్చు.

ఇప్పుడు, మన జీవితములు పాపము, బాధ మరియు కష్టము లేకుండా ఉంటాయని దీని అర్థము కాదు. ఎందుకంటే, మన జీవితముల కొరకు తండ్రి ఈ విషయములను ఎందుకు ప్రణాళికపరచాడో ఆత్మకు తెలుసు, మరియు ఆ ప్రణాళికను భంగము చేయు విధముగా ఆయన విజ్ఞాపనము చేయడు. రోమా 8:28-30లో కొన్ని వరుసల తరువాతనే పౌలు వివరించిన విధముగా, దేవుడు మన జీవితములోని చెడ్డ విషయములన్నిటిని మన మేలు కొరకు ఉపయోగించుకొనుచున్నాడు అని ఆత్మకు తెలుసు. మన పరిశుద్ధతను పూర్తి చేయుటకు, మరియు మనలను క్రీస్తునందున్న అద్భుతమైన నిత్యముండు స్వాస్థ్యములోనికి నడిపించుటకు ఆయన వాటిని ఉపయోగించుకొనుచున్నాడు.

ప్రార్థన ఒక అద్భుతమైన విషయము అయ్యున్నది కదా? సర్వసృష్టికి సృష్టికర్త, పూర్ణుడు మరియు పరిశుద్ధుడైన సర్వశక్తిగల దేవుడు వింటాడు, మరియు మన జీవితములలో జోక్యము చేసుకొనుట ద్వారా స్పందిస్తాడు కూడా. ఆయన స్పందించాలి కాబట్టి స్పందించడుగాని, స్పందించాలని ఆశించుచున్నాడు కాబట్టి స్పందిస్తాడు. మన స్తుతులను మరియు కృతజ్ఞతలను వినుటకు ఆయన ఇష్టపడతాడు. మన పాపములను మనము ఒప్పుకొనినప్పుడు ఆయన కనికరముతో క్షమిస్తాడు. మరియు మన విన్నపములకు ఆసక్తితోను, జ్ఞానముతోను స్పందిస్తాడు. అయితే ప్రతి విశ్వాసి తమ హృదయములు మరియు తలలు ఎన్నో విషయములతో నిండియుండి ప్రార్థనలో తమను తాము సరిగా వ్యక్తపరచుకోలేని పరిస్థితులను ఎదుర్కొంటారు. ప్రతి విశ్వాసి హృదయములు మరియు తలలు కఠోరపరచబడి ప్రార్థించవలసిన విధముగా ప్రార్థించుటకు నిరాకరించు సందర్భములను ఎదుర్కొంటారు. మరియు ప్రతి విశ్వాసి జ్ఞానమునకు మించిన దేవుని మరియు ఆయన ఆశ్చర్యకరమైన మార్గములను గూర్చి అవివేకము కలిగి ఆయనను ఆశ్రయించవలసిన విధముగా ఆశ్రయించని సందర్భములను ఎదుర్కొంటారు. కాబట్టి, మనము ఉత్తమమైన రీతిలో ఉన్నా లేక ఘోరమైన పరిస్థితిలో ఉన్నా, పరిశుద్ధాత్మ స్వయంగా మన పక్షమున ప్రార్థించుచున్నాడు అను విషయము ఆదరణ కలిగించునది కాదా?

ఇప్పటి వరకు, పరిశుద్ధాత్మ యొక్క నిలిచియుండు సన్నిధి, ఆయన చేయు కొనసాగు పరిశుద్ధపరచు కార్యము, మరియు మన కొరకు ఆయన చేయు విజ్ఞాపనము దృష్ట్యా క్రైస్తవ జీవనమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము పరిగణించాము. ఇప్పుడు మన అంతిమ రక్షణ కొరకు విశ్వాసులను భద్రపరచు ఆయన కార్యమును చూద్దాము.

## భద్రపరచుట

భద్రపరచుట అనగా “మన రక్షణ సంపూర్ణమగువరకు విశ్వాసులు విశ్వాసములో భద్రపరచబడు విధముగా పరిశుద్ధాత్మ కృపతో చేయు కొనసాగు కార్యము అయ్యియున్నది.” పరిశుద్ధాత్మ యొక్క భద్రపరచు కార్యము ఆయన నిలిచియుండు సన్నిధిలో నుండి ప్రవహిస్తుంది, తద్వారా మన హృదయములు దేవునికి నమ్మకముగా నిలిచియుంటాయి. అనగా మనము ఏనాడు సందేహించము లేక పాపము చేయము అని అర్థము కాదు. అయితే మన రక్షణ భద్రపరచబడియున్నది అని దీని అర్థమైయున్నది, ఎందుకంటే ఆత్మ మనలో రక్షించు విశ్వాసమును కొనసాగిస్తాడు. రోమా. 8:11-14లో పౌలు చెప్పిన మాటలను వినండి:

> మృతులలోనుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల, మృతులలోనుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపజేయును. కాబట్టి సహోదరులారా, శరీరానుసారముగా ప్రవర్తించుటకు మనము శరీరమునకు ఋణస్థులము కాము. మీరు శరీరానుసారముగా ప్రవర్తించినయెడల చావవలసినవారై యుందురు గాని ఆత్మచేత శారీర క్రియలను చంపినయెడల జీవించెదరు. దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులైయుందురు (రోమా. 8:11-14),

పరిశుద్ధాత్మ మనలను పునరుజ్జీవపరచి మనలో జీవిస్తుంటే, ఆయన మనలను నడిపిస్తాడు కూడా అని పౌలు బోధించాడు. మరియు ఆయన మనలను నడిపిస్తుంటే, మనము శాశ్వతముగా దేవుని కుమారులైయున్నాము, మరియు ఆయన మన శరీరములను తుదకు మహిమలో తిరిగిలేపుతాడు.

మనము క్రీస్తును విశ్వసించినప్పుడు, మన రక్షణ నిత్యము వరకు భద్రపరచబడుతుంది. అయితే మనము ఏమి చేసినా రక్షిస్తాను అని దేవుడు వాగ్దానము చేశాడు కాబట్టి ఇలా జరుగుటలేదు. బదులుగా, పరిశుద్ధాత్మ మనలను భద్రపరుస్తాడు కాబట్టి ఇలా జరుగుతుంది. నిజమైన విశ్వాసులు విశ్వాసములో స్థిరముగా నిలబడియుండునట్లు, ఏనాడు క్రీస్తును పూర్తిగా విడిచిపెట్టకుండా ఉండునట్లు ఆయన చూచుకుంటాడు. ఫిలిప్పీ. 1:6లో పౌలు వ్రాసినట్లు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినమువరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను (ఫిలిప్పీ. 1:6).

మనము మారుమనస్సు పొందినప్పుడు ఆత్మ మన రక్షణను ఆరంభిస్తాడు అని మనకు తెలుసు. కాబట్టి యేసు తిరిగివచ్చినప్పుడు మనము మహిమపరచబడు వరకు ఆయన తరచుగా మనకు రక్షణను అనువర్తించుటను కొనసాగిస్తాడను నిశ్చయతను మనము కలిగియుండవచ్చు. గలతీ. 3:1-5, 1 థెస్స. 5:23, 24, మరియు 1 పేతురు 1:3-5 వంటి చోట్ల మనము ఈ ఆలోచనను చూడవచ్చు.

> మన రక్షణలోని గొప్ప సత్యములలో ఒకటి ఏమిటంటే "పరిశుద్ధుల యొక్క ఓరిమి" అనునది — దీనిని స్పర్జన్ "రక్షకుని యొక్క ఓరిమి" అని సూచించాలని ఆశించాడు, మరియు రక్షకుడు మన పక్షమున ఓరిమి చూపాడు, మరియు మనము ఆయనయందు ఉన్నాము కాబట్టి, ఆయనలో మనము భద్రపరచబడియున్నాము. మరియు నేను దీనికి ఏ విధముగా అసమ్మతిని తెలుపుటలేదు. అయినను, ఓరిమికి ఒక విశేషమైన కోణము కూడా ఉన్నది, దానిలో దేవుని ఆత్మ ఆరంగేట్రం చేసి ప్యూరిటన్లు "ఆచరణాత్మక మార్గములు" అని పిలచు వాటిని ఉపయోగించి, మన అనుభవము విషయములో మనము ఓరిమి చూపునట్లు చేస్తాడు. అయితే, ఆయన దీనిని ఎలా చేస్తాడు? ... సరే, ఆయన దీనిని ప్రేమగల, మృదువైన, నిశ్శబ్దమైన మార్గములలో చేస్తూ, మనలను నడిపించుటకు ఎల్లప్పుడూ వాక్యమును ఉపయోగిస్తాడు. ఇందువలనే మన రక్షణ నిమిత్తము దేవుడు కలిగియున్న అంతిమ గమ్యమునకు మనలను నడిపించుటకు "వాక్యము మరియు ఆత్మ" — వాక్యము మరియు ఆత్మ, వాక్యము మరియు ఆత్మ — అందమైన సామరస్యములో పని చేస్తాయని సంస్కరణ సిద్ధాంతములో మనము మాట్లాడతాము.
>
> — డా. డేని అకిన్

పరిశుద్ధాత్మ యొక్క భద్రపరచు కార్యమును గూర్చి లేఖనము మాట్లాడు మరొక సామాన్యమైన విధానము చట్టబద్ధమైన ముద్ర అను భాషను ఉపయోగించుట అయ్యున్నది. ప్రాచీన లోకములో, ముద్ర అనునది భౌతిక గురుతును వేయునట్లు తడి మట్టి లేక మైనములో, లేక ఒక లోహములో నొక్కి వేయు ఉంగరము లేక మరొక పరికరము అయ్యుండేది. ఆ ముద్ర సంతకము వలె పని చేసేది, కాబట్టి అది వేయబడిన పత్రము లేక వస్తువు అధికారికముగా ఆమోదించబడేది. ఉదాహరణకు, యేసు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పాతిపెట్టబడినప్పుడు, సమాధిలో ఉన్న యేసు శరీరమును ఎవరు తీసివేయకుండా ఉండుటకుగాను ఆ రాతి మీద రోమీయుల ముద్ర వేయబడింది అని మత్తయి 27:66 ప్రస్తావిస్తుంది.

పరిశుద్ధాత్మ విషయములో, ఆయన దేవుని యొక్క యజమానత్వ ముద్ర వలె పని చేస్తాడు, మరియు ఆత్మను కలిగియున్నవారు నిజముగా దేవునికి చెందినవారు అని కనుపరుస్తాడు. మరియు వారిని ఏ ఒక్కరు దేవుని నుండి దొంగిలించలేరు. కొన్ని విధాలుగా, ఇది ప్రాచీన దాసత్వ అలవాటును పోలియున్నది. ఉదాహరణకు, ఒక వ్యక్తిని జీవితకాల దాసునిగా గుర్తించుటకు అతని చెవ్వు కుట్టబడిన ఆచారమును నిర్గమ. 21:6 వర్ణిస్తుంది. ఇదే విధముగా, పరిశుద్ధాత్మ విశ్వాసులను దేవుని యజమానత్వ ముద్రతో భద్రపరుస్తాడు. 2 కొరింథీ 1:22లో, పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> ఆయన మనకు ముద్రవేసి, మన హృదయములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించియున్నాడు (2 కొరింథీ. 1:22).

దేవుడు మనలను పరిశుద్ధాత్మతో ముద్రించినప్పుడు, ఆయన మనలను కేవలం తన స్వాస్థ్యముగా మాత్రమే చేసుకోడు. మనము అనుభవించుటను ఆరంభించిన రక్షణ తుదకు పూర్ణతలో మనకు కలుగునట్లు ఆయన *సంచకరువుగా* ఉంటాడు. ప్రాచీన దాసత్వములోని గురుతులు మరియు ముద్రలకు భిన్నముగా, దేవుని ముద్ర మనలను *దాసులుగా* మాత్రమే గుర్తించదు. అది మనలను ఆయన పిల్లలు మరియు వారసులుగా కూడా గుర్తిస్తుంది. ఎఫెసీ. 1:13-14లో పౌలు ఈ ఆలోచనలను జతపరచిన విధానమును వినండి:

> క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు (ఎఫెసీ. 1:13-14).

మనము పరిశుద్ధాత్మను పొందుకున్నప్పుడు, మన రక్షణ యొక్క భవిష్యత్ సంపూర్ణతను మాత్రమేగాక, మన “స్వాస్థ్యమును” కూడా నిశ్చయపరచు దేవుని వాగ్దానమును మనము పొందుకుంటాము. ఒక దాసుడు తన యజమాని నుండి స్వాస్థ్యమును పొందుకోడు. స్వాస్థ్యము అనునది ఒక బిడ్డ తండ్రి యొద్ద నుండి పొందుకొనునది.

మరియు ఆ స్వాస్థ్యము మన అంతిమ రక్షణ అయ్యున్నది — అనగా యేసు తిరిగివచ్చినప్పుడు పరిశుద్ధాత్మ వలన మనము *మహిమపరచబడుట.* మహిమపరచబడుటలో మన శరీరము నాశనముకాని, అమర్త్య స్థితికి చేరుట కూడా భాగమైయున్నది. మనము ఇంతకు ముందు చూసినట్లు, పౌలు దీనిని గూర్చి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రోమా. 8:11-14లో మాట్లాడాడు. అయితే 1 కొరింథీ. 15లో అతడు మరిన్ని వివరములను ఇచ్చాడు. ఉదాహరణకు, 37-44 వచనములలో, మన ప్రస్తుత శరీరములను అతడు విత్తనములతో పోల్చాడు. అనుసంధానముగా, మన పునరుత్థాన శరీరములను అతడు ఆ విత్తనములలో నుండి ఎదుగు మొక్కలతో పోల్చాడు. 1 కొరింథీ 15:42-44లో పౌలు ఏమి వ్రాసాడో ఒకసారి చూద్దాము:

> శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును; ఘనహీనమైనదిగా విత్తబడి మహిమగలదిగా లేపబడును; బలహీనమైనదిగా విత్తబడి, బలమైనదిగా లేపబడును; ప్రకృతిసంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మసంబంధ శరీరముగా లేపబడును. ప్రకృతిసంబంధమైన శరీరమున్నది గనుక ఆత్మసంబంధమైన శరీరముకూడ ఉన్నది (1 కొరింథీ 15:42-44).

మన బలమైన, మహిమ శరీరములు పరిశుద్ధాత్మ ద్వారా పునర్నిర్మించబడతాయి కాబట్టి అవి నైతికముగాను, భౌతికముగాను పరిపూర్ణమైనవిగా ఉంటాయి. అవి అపకీర్తికి మరియు పాపమును చేయుటకు అసమర్థత కలిగియుంటాయి, రోగము మరియు మరణము లేకుండా ఉంటాయి. వాస్తవానికి, మన పునరుత్థాన శరీరములు పునరుత్థానము తరువాత యేసు పొందుకొనిన శరీరములను పోలియుంటాయి అని 1 కొరింథీ. 15:48, 49లో పౌలు బోధించుటను కొనసాగించాడు. 2 కొరింథీ 3:18లో, పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> మన మందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము (2 కొరింథీ. 3:18).

మనము మహిమపరచబడుట మన అంతిమ స్థితి అయ్యుంటుంది, అప్పుడు మనము మన శరీరములలో మరియు ఆత్మలలో పాపము యొక్క సన్నిధి, ప్రభావము మరియు పరిణామాల నుండి సంపూర్ణముగా విమోచించబడి, తుదకు క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిలో మహిమకరమైన ఆశీర్వాదములలోనికి ప్రవేశిస్తాము.

పరిశుద్ధాత్మ యొక్క భద్రపరచు కార్యము, మరియు మన జీవితములలో అది కలిగించు ఓరిమి, మనకు అద్భుతమైన నిశ్చయతను మరియు సమాధానమును అనుగ్రహించాలి. దేవుని ఆత్మ మనలో నివసిస్తాడు, మరియు మనము అనుభవించుటను ఆరంభించిన రక్షణ అంతము లేకుండా ఉంటుంది. మరియు తుదకు ఆయన మనలను పాపము యొక్క సన్నిధి మరియు ప్రభావముల నుండి సంపూర్ణ స్వాతంత్ర్యము మరియు మహిమలో మన అంతిమ పునరుత్థానముతో సహా మరి ఉన్నతమైన ఆశీర్వాదములలోనికి నడిపిస్తాడు. మనము నిజముగా సువార్తను నమ్మితే, మన రక్షణను కోల్పోతాము అని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఏనాడు భయపడకూడదు. బదులుగా ఆత్మ తాను ఆరంభించిన కార్యమును నెరవేర్చు విషయములో నమ్మదగినవాడు అని వాగ్దానములో మనము విశ్రమించవచ్చు — మరియు *విశ్రమించాలి.*

## ముగింపు

విశ్వాసిలో పరిశుద్ధాత్మను గూర్చిన మన పాఠములో, పునరుజ్జీవనము, మారుమనస్సు, మనలను నీతిమంతులుగా తీర్చుట మరియు పరిశుద్ధపరచుట అను ఆత్మకార్యముల దృష్ట్యా మారుమనస్సును మనము విశదీకరించాము. ఆయన విశ్వాసులలో నిలిచియుండుట, పరిశుద్ధపరచుట, వారి కొరకు విజ్ఞాపన చేయుట మరియు భద్రపరచుటను చూస్తూ క్రైస్తవ జీవనములో ఆయన భూమికను మనము పరిగణించాము.

న్యూమటాలజిని గూర్చిన ఈ పాఠ్యక్రమములో, మనము పరిశుద్ధాత్మ యొక్క దైవత్వము, వ్యక్తిత్వము మరియు కార్యమును విశదీకరించాము. త్రిత్వములో, లోకములో, సంఘములో మరియు విశ్వాసిలో ఆయన పాలుపంపులలోని అనేక విషయముల మీద మనము దృష్టిపెట్టాము. ఆత్మ సృష్టిలో అత్యంత సూటిగా పాలుపంచుకొను, మరియు మన జీవితములను సూటిగా ప్రభావితము చేయు త్రిత్వములోని పురుషమూర్తి అయ్యున్నాడు అని మనము చూశాము. ఆయన పరిచర్యలు ఎంత ప్రాముఖ్యమైనవో, ఆయన మనతో ఎంత దగ్గరగా సహవాసము చేయుచున్నాడో జ్ఞాపకము చేసుకొని, ఆ విషయముల మీద మనము *ఆధారపడగలిగితే,* జీవితములోని కష్టములు మరియు ఒత్తిళ్లను అధిగమించుటకు మనము అంత ఎక్కువగా సిద్ధపడగలుగుతాము. మరియు మన దేవుడు ఎంత మంచివాడో, మరియు ఎంత ఎక్కువ కృతజ్ఞతలకు, స్తుతికి మరియు విధేయతకు ఆయన అర్హుడో మనము గ్రహించగలుగుతాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.